RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA.

సంపుటి: 16 | సంచిక : 46 | ఆదివారం 24. 5. 2026 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

తెలంగాణ వాణి

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292

## ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం బాధ్యత

ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

ఆరోగ్యమే మనకు అసలు సిసిలు సంపద

యోగా, ధ్యానం, ప్రాణాయామం జీవితంలో భాగం కావాలి

ఆగస్టు 15 నాటికి రాష్ట్రమంతటా సంజీవని

కండ్రిగలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమంలో చంద్రబాబు



## రైతులకు ఆధునిక టెక్నాలజీల ను అందించాలి

డిమాండ్ ఉన్న పంటలనే రైతులు సాగు చేయాలి

వ్యవసాయ వర్సిటీలో విత్తన వారోత్సవాలు ప్రారంభించిన మంత్రి తుమ్మల






## యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

- దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి ఉద్యోగాలు
- ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు
- 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



ప్రజాసాక్షి యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 23

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రూ. 99.55 కోట్లతో యాదగిరిగుట్ట ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

వివరాలు 2లో

## వందకోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర
- సరస్వతి స్వామి ఆధ్వర్యంలో వైభవంగా భూమిపూజ
- సాంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ నిర్వహించిన వేద పాఠశాల భూమిపూజ
- యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి క్షేత్రంలో వేద పాఠశాల భూమిపూజ కార్యక్రమం
- కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామితో కలిసి భూమిపూజలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ప్రధాని మోడీతో రామ్మోహన్ కుటుంబం భేటీ

జీవితాంతం గుర్తుండి పోయే మధుర క్షణం అంటూ పోస్ట్



ఢిల్లీ (తెలంగాణ వాణి)

కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం కుటుంబంతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి తల్లి ప్రధాన మంత్రికి మొక్కను బహుకరించారు. కుటుంబంతో కలిసి ప్రధాని మోదీని కలవటంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఎక్స్‌లో ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. ఆ పోస్టులో.. 'ఈ రోజు మా కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే ఓ భావోద్వేగ క్షణం. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కుటుంబ సమేతంగా కలిసే అదృష్టం కలగడం ఎంతో ఆనందంగా, గర్వంగా భావిస్తున్నాను'.. ఆయన అసాధారణ వ్యక్తిత్వం, ఆప్యాయత మా కుటుంబంలోని మూడు తరాలను ఒకేలా ఆకట్టుకుంది.

## గోదావరి పుష్కరాలకు వేయికోట్లు



జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం

గంగాధర కాలేజీలో పోస్టుల భర్తీకి ఆమోదం

కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరు

తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

హైదరాబాద్ తెలంగాణ వాణి)

వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో.. సంబంధిత పనులకు రూ.వెయ్యి కోట్ల కేటాయిస్తూ తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తొలి విడతగా రూ.300 కోట్ల మంజూరుకు పచ్చజెండా ఊపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, పాలు అందించాలని నిర్ణయించింది.

వివరాలు 2లో

## హరీష్ రావువి పగటి కలలు

అధికారంలోకి రావడం

కల్ల ఫ్యూచటర్ సిటీపై బాధ్యాతారాహిత్య ప్రకటన

అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా బిఆర్ఎస్

మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ తెలంగాణ వాణి)

ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇది బ్లాక్ మెయిల్ రాజకీయమని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలా? వద్దా? ఆయన చెప్పాలన్నారు. 'ఇలా చేస్తే పెట్టుబడులు రావు. పక్క రాష్ట్రాలకు వెళ్తాయి. ఫ్యూచర్ సిటీలో కాలుష్యకారక పరిశ్రమలు ఉండవు. దాన్ని రద్దు చేస్తామనడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని బీఆర్ఎస్ అడ్డుకుంటోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు యత్నిస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటిరోజు నుంచే బీఆర్ఎస్ నేతలు విమర్శలే ప్రధాన అంశంగా ముందు కెళ్తున్నారని తెలిపారు. జంట నగరాలకు సంబంధించిన మెట్రోను విస్తరించాలను కుంటే అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు చీప్ పాలిటిక్స్.. బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ చేయొద్దని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కడ అభివృద్ధి చేస్తే అక్కడ ఆపుతామంటే ఎలా అని ప్రశ్నించారు.




## రెండోవిడతలో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు

- ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పన మంజూరు
- పాత ఇందిరమ్మ ఇల్ల పూర్తికి నిధులు కేటాయింపు
- జూన్ 1న కొఠారి గ్రామంలో ఆదివాసీల ఇందిరమ్మ కాలనీ ప్రారంభం
- కేబినేట్ నిర్ణయాలను వివరించిన మంత్రి పొంగులేటి

## అమెరికాకు భారత్ కీలక భాగస్వామి

భద్రత, వాణిజ్య,సాంకేతిక రంగాల్లో సహకారం

ప్రధాని మోడీతో అమెరికా విదేశాంగ మంత్రి రూబియో చర్చలు

ఢిల్లీ (తెలంగాణ వాణి)

భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాలలో అమెరికా-భారత్ సహకారాన్ని మరింతగా పెంపొందించే మార్గాలపై ప్రధాని మోదీతో చర్చించినట్లు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు.





## వేతనాలు ఇప్పించి ఆదుకోవాలని వేడుకోలు

**మందమర్రి మే 23 (తెలంగాణ వాణి విలేకరి)**

నాలుగు నెలలుగా బకా యి వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఏదుర్కొంటు న్నామని వేతనాలు ఇప్పించి మా కుటుంబా లను ఆదుకోవాలని మందమర్రి ఏరియా సులబ్ కాంట్రాక్ట్ కార్మి కులు వేడుకుంటున్నారు. శనివారం ప్రెస్ క్లబ్ సమా వేశం లో వారు మట్లాడు తూ గత నాలుగు నెల లుగా జీతాలు లేక కుటుం బ పోషణ కూడా కష్టంగా మారిందని,దీనిపై సూప ర్వైజర్ అఖిలేష్ కుమా ర్‌ను పలుమార్లు సంప్రదిం చగా, కొత్తగా వచ్చిన జీఎం రాధాకృష్ణ తమ బిల్లులపై సంతకం చేయ డం లేదని, అందువల్ల జీతాలు విడుదల కావడం లేదని చెప్పినట్లు కార్మి కులు పేర్కొన్నారు. ఇప్ప టికే ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా నష్ట పోతున్నా మని, రోజువారీ అవస రాలు తీర్చుకోవడం కూడా భారంగా మారిందని కార్మికులు వాపోయారు. స్థానిక జీఎం వెంటనే చొరవ తీసుకుని సులబ్ కాంప్లెక్స్‌లలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను గుర్తించి, పెండింగ్‌లో ఉన్న జీతాలను త్వరితగతిన చెల్లించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రామ్ అజయ్, ఎరుకల పద్మ, మిరియాల సారయ్య, పల్ల మహేశ్వరి, కనకయ్య, సమ్మయ్య, అమృత, సునీత, సువక్త, సంపత్, గణేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా.




**నిర్మల్, మే:23(తెలంగాణ వాణి ప్రతినిధి)**

జిల్లాలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు కొనుగోలు చేసిన వరి, మొక్కజొన్న ధాన్యం వివరాలను సమీక్షించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ధాన్యం తరలింపునకు అనుగుణంగా లారీలను సమకూర్చుకోవాలన్నారు. తగినంత మంది హమాలీల ద్వారా తూకం, ధాన్యం లోడింగ్ ప్రక్రియ పూర్తి చేస్తూ ఉండాలన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నందున, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తగిన వసతులు ఉండాలన్నారు. అధికారులంతా కొనుగోలు ప్రక్రియ పై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డిఎం మార్క్ ఫెడ్ మహేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మనిషికి సహాయం చేసి మానవత్వం చాటిన మనసున్న మహా రాజు,ప్రభు

**జమ్మికుంట:మే 23 (తెలంగాణ వాణి)**



గత కొన్ని నెలలుగా జమ్మికుంట ఫ్లైఓవర్ పైన నివాసాన్ని ఏర్పరచుకొని జీవిస్తూ ఉన్నాడు.మండు టెండల్లో ఉంటున్న అతన్నీ గమనించిన అంతర్జాతీయ క్రీడాకారులు,జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు,వోజ్జ రాజు,ఉపాధ్యక్షులు డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) లు ఆయన వద్దకు చేరుకొని ఆయనకి ఆహారం నీళ్ల బాటిల్ అందజేసి,మాన వత్వాన్ని చాటుకున్నారు, అతనితో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు, అతనిది స్వగ్రామం జమ్మి కుంట మండలం శాయంపేట గ్రామానికి చెందిన ప్రశాంత్ గా చెప్పారు,గత కొంత కాలంగా మానసిక స్థితి బాగుండకపో వడంతో పిచ్చివాడిలా ఫ్లై ఓవర్ బ్రిడ్జి పైనే రాత్రింబవళు జీవనం గడుపుతున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ సందర్భంగా జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు రాజు ప్రభు మాట్లాడుతూ జమ్మికుంట ఇన్స్పెక్టర్,తాహసిల్దార్, జమ్మికుంట మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక చొరవ తీసుకొని వారి కుటుంబ సభ్యులను పిలి పించి,మానసిక రోగిగా మారిన ప్రశాంత్ ను హైదరా బాదులోని ఎర్రగడ్డ (పిచ్చా సుపత్రి)వైద్యం చేయిస్తే సంపూర్ణ మానసిక,శారీరక ఆరోగ్యవంతులుగా అవుతా రని,ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన వాళ్ళు అవుతారని విజ్ఞప్తి చేశారు.

## ఇతర రాష్ట్రాల కార్మికుల వివరాల నమోదు ప్రక్రియ ప్రారంభం



**కొత్తపల్లి/కరీంనగర్:మే 23 (తెలంగాణ వాణి)**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయడానికి ఇతర రాష్ట్రాల నుండి వచ్చి నివసి స్తూ వివిధ రంగాల్లో పనిచేస్తు న్న కార్మికుల వివరాల నమో దు ప్రక్రియను కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రారంభించి నట్లు కొత్తపల్లి ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో నేపాల్,బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి వచ్చి స్థానికంగా నివసి స్తున్న కార్మికుల వ్యక్తిగత వివరాలు,నివాస చిరునా మాలు,ఉపాధి వివరాలను సేకరించి ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా కొత్తపల్లి స్టేషన్ హౌస్ అధికారి ట్రైనీ ఐపిఎస్ సోహం సునిల్ మాట్లాడుతూ,శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన కోసం వలస కార్మికుల వివరాల నమోదు ప్రక్రియను చేపట్టిన ట్లు తెలిపారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ముంద స్తు చర్యల్లో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహిస్తు న్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొని కార్మికులకు అవగాహన కల్పిస్తూ వారి వివరాలను నమోదు చేశారు.

# టీపీసీసీ ఎస్సీ సెల్ కార్య వర్గాన్ని ప్రకటించిన కవ్వంపల్లి



**హైదరాబాద్:మే 23 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

టీపీసీసీ ఎస్సీసెల్ కార్యవ ర్గాన్ని రాష్ట్ర చైర్మన్,మాన కొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రకటించారు.అలాగే జిల్లాలకు అధ్యక్షులను కూడా నియమించారు. ఈ మేరకు గాంధీభవన్లో టీపీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్,ప్రధాన కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, కార్యదర్శులతోపాటు జిల్లా అధ్యక్షుల పేర్లను వెల్లడిం చారు.ఎస్సీ సామాజికవర్గం లోని అన్ని ఉప కులాలకు ఈ కమిటీలో చోటు కల్పించామ ని డాక్టర్ కమ్మంపల్లి పేర్కొన్నా రు.27 జిల్లాలకు అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 16 మంది, ప్రధాన కార్యదర్శులు గా 9 మంది,కార్యదర్శులుగా 29 మంది,అధికార ప్రతిని ధులుగా ఇద్దరిని నియమిం చినట్లు వెల్లడించారు.6 జిల్లాలు మినహా అన్ని జిల్లాల కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నూతనంగా నియమితులైన వారికి ప్రత్యేక శిక్షణాతరగతులు నిర్వహించ నున్నట్లు సత్యనారాయణ చెప్పారు.రాష్ట్ర ఉపాధ్యక్షు లుగా డాక్టర్ గడ్డం శ్రీనివాసు లు,డాక్టర్ చేపూరి చిరంజీవి, డాక్టర్ కోలపురి చంద్రశేఖర్, గడ్డం రాజశేఖర్,మునిగల్ల విజయ్ కుమార్,బత్తుల పరశురాములు,నరేన్ రాజా అనేరలి,కుర్మె మహేందర్, గుర్రం కోటేష్,నీరటి సుదర్శన్,కొమ్ము విజయ్ కుమార్,కాకునూరి మహేందర్,లంకిపల్లి వెంకట నర్సయ్య,బందెల రాజభద్రయ్య,బొట్ల శ్రీనివాస్, వినోద్ సింగ్ ను నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా డాక్టర్ బొమ్మెర సమ్మయ్య, డాక్టర్ ఈ అనిల్ కుమార్, దబ్బెట రమేష్,పుల్లా దుర్గం, కొండూరి కిరణ్ కుమార్, అందె గంగా జమున, సముద్రాల లక్ష్మణ్,ఆకునూరి బాలరాజు,జే గోవర్ధన్, అధికార ప్రతినిధులుగా ఆరెపల్లి రాజేందర్,హెచ్ఎర్ మోహన్ లను నియమించారు. రాష్ట్ర కార్యదర్శులుగా దుర్గం శేఖర్,ఎన్.కొర్నెల్,శేషం కిరణ్ కుమార్,గొర్రె మహేందర్, బీ.వై సుదీష్ కుమార్,చుక్కా శ్రీనివాస్,నగరిగారి దేవదాస్, పుల్యాల గాంధీ,పిడుగు మమత,పి.శంకర్,కొంటం గణేశ్,మనీషా విష్ణు,పి.క్రాంతి కుమార్,తెలుగమల్ల ఆర్తి, బీమ వినయ్ కుమార్, ఎనుగంటి హరీశ్,సుద్దమల్ల శ్రావణ్ కుమార్,మీదింటి సురేందర్,మారెపల్లి నిల్ కుమార్,పోలెపాక జ్యోతి, బానాల వెంకన్న,సిరిసాల సత్యనారాయణ,డాక్టర్ మడికొండ శ్రీను,పోతుల మల్లేశ్, కొండెల్పు అర్జున్, ఆంథోని సురేష్,బొబ్బిలి రమేశ్,మాటపతి నాగయ్యస్వామి,గడ్డం యాదగిరి లను నియమించారు.

**జిల్లా అధ్యక్షులు వీరే..**

పరమేశ్వర్(అదిలాబాద్), పి.నర్సింహులు(మంచిర్యాల),కట్టా శ్యామ్ సుందర్(నిర్మల్),దుర్గం హంసరాజ్ (ఆసిఫాబాద్), కొరివి అరుణ్ కుమార్ (కరీంనగర్),దుమాల రాజ్ కుమార్ (జగిత్యాల),పందుగ ప్రదీప్ (రాజన్న సిరిసిల్ల), భూమని బాలరాజు (కామారెడ్డి),ఆరూరి సాంబయ్య (హన్మకొండ), చిలువేరి శ్రీనివాస్ (వరంగల్) చేపూరి వినోద్ (జనగామ), జి.శ్రీహరి (సంగారెడ్డి) మల్కగల్ల కరుణాకర్ (సిద్దిపేట),కావలి చంద్రయ్య (మేడ్చల్ మల్కాజిగిరి), క్యారగారి శ్రీధర్ (రంగారెడ్డి), పసుల రాజు(మహబూబ్ నగర్),ఈరగోపు రాజ్ కుమార్ (వనపర్తి),మల్ల శ్రీనివాస్ (గద్వాల), వెంకటేశ్వరం నిరంజన్ (నాగర్ కర్నూల్),తిప్పర్తి శ్రీధర్ (మహబూబాబాద్), బోద స్వామి (నల్గొండ), మట్టెవేద తిరుపతి (ములుగు),బట్టగల వెంకటయ్య (నారాయణపేట),గద్దల రమేష్ (కొత్తగూడెం),అదాల నిఖిల్ కుమార్ (హైదరాబాద్ ),బైండ్ల శ్రీనివాస్ (ఖైరతాబాద్), దాసరి శ్యామసుందర్ (సికింద్రాబాద్ ) ఉన్నారు.

# మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా

**-ప్రజా ప్రభుత్వ లక్ష్యాలపై క్షేత్ర స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి.**

**కరీంనగర్:మే 23 (తెలంగాణ వాణి)**

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు మహిళా వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుం దని, సమన్వయంతో ఈ మహిళా వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలపై మహిళా,శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, మెప్మా శాఖల అధికారులతో శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా వారోత్సవాల సందర్భంగా రోజూ వారీగా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని,గ్రామ, మండల,జిల్లా స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మే 25 వ తేదీన పోషకాహార మిషన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహార వంటకాల ప్రదర్శన ఏర్పాటు చేసి,సే నో టూ జంక్ ఫుడ్ పై అవగాహన, వంటల పోటీలతో పాటు గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పరీక్షలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లోని వార్డులలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. మే 26 వ తేదీన బాల్య వివాహాల నిర్మూలన తెలంగాణ లక్ష్యంగా బాల్య వివాహం -- బతుకు ఆగం పేరుతో బాల్య వివాహాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పోస్టర్లు, పాంప్లెట్లు, గోడలపై చిత్రలేఖనం,తదితర ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే గ్రామాలను గుర్తించి, మత పెద్దలు,కల్యాణ మండపాల నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి,1098,181 సేవలపై విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులకు సూచించారు.అలాగే నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వారికి పాస్ బుక్ లు అందజేసి,సన్మానం చేయాలని ఆదేశించారు. మే 27 వ తేదీన మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు,షీ టీమ్స్ సమన్వయం, కార్యాలయాల్లో పోష్ నిబంధనల అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మహిళా సంఘాల సభ్యులకు లోన్ మేళా నిర్వహించాలన్నారు.మే 29 వ తేదీన జిల్లాలో నూతన అంగన్‌వాడీ కేంద్రాలు,వీఓ భవనాలు, మెప్మా ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో క్యాంటీన్ ప్రారంభించాలని సూచించారు. ఈ నెల 30వ తారీఖున అమ్మ మాట అంగన్వాడి బాట పేరుతో అంగన్వాడి బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించడం జరిగింది.ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల నిండిన పిల్లలకు ప్రాథమిక పాఠశాలకు పంపించడానికి సర్టిఫికెట్లు అందజేయాలని అలాగే సూచించారు.అలాగే కొత్తగా అంగన్వాడీ కేంద్రాలకు కొత్త పిల్లల్ని చేర్చుకోవడం, పిల్లల సంఖ్యను పెంచడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఖఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తనాజీ వాకడే,జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి మెప్మా పీడీ స్వరూప రాణి డి ఆర్ డి ఎ, పి డి గీత,డిపిఓ జగదీశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సత్వరమే పూర్తి చేయించండి

- గృహప్రవేశాలకు సిద్ధం చేయండి.
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.

**కరీంనగర్:మే 23(తెలంగాణ వాణి ప్రతినిధి)**




జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి సత్వరమే పూర్తి చేయా లని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అధికారులు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని, తాగునీటి సమస్య తలెత్తకుం డా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులు,ఐకెపి వీవో భవనాల నిర్మాణం,గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం,ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, తాగునీటి సమస్యల నివారణ చర్యలు తదితర అంశాలపై జిల్లా,మండల స్థాయి అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమా వేశంలో జిల్లాస్థా అధికారులు, ఎంపీడీవోలు,ఎంపీవోలు, ఐకెపి ఏపీఎంలు,పంచాయ తీరాజ్ శాఖ అధికారులు, ఏఈలు,డీఈలుఈఈలు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా పనులకు సంబంధించి న జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు.అనంతరం అధికారులకు కీలక సూచ నలు చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూగ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో పాఠశాలల్లో చేపడుతున్న టాయిలెట్ల నిర్మాణం,కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించా రు.ఇంకా పనులు ప్రారంభం కాని ప్రాంతాల్లో వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు.అధికారుల నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.గ్రామాల్లో ఐకెపి వీవో భవనా లు,గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాల ని సూచించారు.జూన్ 2 తర్వాత ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరు ప్రక్రియపై ప్రభుత్వం దృష్టి పెట్టనున్న నేపథ్యంలో జిల్లాలో ఇళ్ల నిర్మాణ పను లను వేగవంతం చేసి,గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా అన్ని రకాల పెన్షన్లకు సంబంధించి కేవైసీ అప్‌డేట్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.గ్రామాల్లో సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పని చేయాలని, తాగునీటి సమస్యలు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇతర అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక కృషి చేయాలని సూచిం చారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఇంచార్జి జెడ్పి సీఈవో పవన్ కుమార్ డి ఆర్ డి ఓ గీత డిపిఓ జగదీశ్వర్ జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి జిల్లాస్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు

**కరీంనగర్ మే 23 (తెలంగాణ వాణి)**




కరీంనగర్ లోని వీ కన్వెన్షన్ లో వెంకట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 2025- 26వ సంవత్సరంలో పదవ తరగతిలో అతి ఉత్తమమైన మార్కులు సాధించిన 196 మంది విద్యార్థులకు ఫౌండేషన్ వారు గంపవజ్రమ్మ విద్యా పురస్కారంతో పాటు విద్యార్థులకు ప్రోత్సాహంగా ప్రతి విద్యార్థికి నగదు 3000 రూపాయలు ఇవ్వడం జరిగింది.గోల్డ్ మెడల్ పాఠశాల ప్రధానోపాధ్యా యులకు సన్మానం చేశారు. నేటి కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఎస్ మురళీ మోహన్ ఐఆర్ఎస్ ప్రిన్సిపల్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ హైదరాబాద్ విచ్చేసి విద్యా ర్థులకు గోల్డ్ మెడల్ తో పాటు సర్టిఫికెట్ను అందజేశారు. వారు మాట్లాడుతూ వెంకట్ ఫౌండేషన్ వారు చేస్తున్నటు వంటి పేద విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టడం వారి చదువుకు తోడ్పడడం చాలా ఆనందం అంతే కాకుండా విద్యార్థులు కూడా మీ యొక్క లక్ష్యాన్ని చేరేవరకు కష్టపడి చదివి మంచి పేరు తెచ్చుకో వాలని తెలిపారు.ఈ కార్యక్ర మానికి రావుల గిరిధర్ ఐపీఎస్ హైదరాబాద్ విచ్చేసి విద్యార్థులు చదువుతోపాటు మంచి క్రమశిక్షణ ఉన్నట్ల యితే ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవచ్చని తెలుపుచూ విద్యార్థులకు చదువు పట్ల సమాజం పట్ల తల్లిదండ్రుల పట్ల ఎలా ఉండాలనేది చాలా సున్నితంగా తెలియజేసినారు మార్కులు సాధించినప్పుడు సంతోష పడొద్దు మనం కష్టపడి మన అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చినపుడు మన యొక్క లక్ష్యం సంతోషం పూర్తి అవుతుందని తెలియజేసినారు.గత మూడు సంవత్సరాల నుండి వై రఘునాథం ఎక్సలెన్స్ అవార్డును ఇవ్వడం జరుగుతుంది ఈ సంవత్సరం కొండ వేణుమూర్తికి అవార్డును అందజేయడం జరిగినది వీరు లయన్స్ క్లబ్ మరియు ఐ హాస్పిటల్ కరీంనగర్ ఈ అవార్డును ఎంపిక చేసి ఇవ్వడం చాలా ఆనందదాయం వారు మాట్లాడుతూ వెంకట్ ఫౌండేషన్ వారు విద్యార్థులపై మరియు సేవారంగంపై దృష్టి పెట్టి ప్రోత్సహించడం నాకు ఎంతో సంతోషం అనిపించింది అని తెలియజేసినారు.ఈ కార్యక్రమానికి వెంకటేశ్వరరావు ఎండి చలిమడ ఫీట్స్ కరీంనగర్ వారు కూడా విచ్చేసి గంప వెంకట్ ఇలాంటి కార్యక్రమాలను చేయడం చాలా గొప్పతనం ఎందరో డబ్బు సంపాదిస్తుంటారు కానీ మన సంపాదించిన దానిలో సమాజ సేవ కొరకు చేయడమే మానవసేవయే మాధవ సేవగా అభినందించినారు.ఇట్టి కార్యక్రమంలో వెంకట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెంకట్ మరియు వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జయ రాములు నటరాజు రవి,సెక్రటరీ సతీష్, వీరేశం.నాగరాజు,ప్రతాప్, రవికాంత్,సాయి కృష్ణ.శంకర్ మరియు వెంకట్ ఫౌండేషన్ అడ్వైజర్ గోపాల్ రెడ్డి అడ్వకేట్,హరీష్ బాబు తదితరులు పాల్గొన్నారు నేటి కార్యక్రమంలో సుమారు 700 మంది పాల్గొన్నారు విద్యార్థులకు ఉదయము స్నాక్స్ టీ మధ్యాహ్నం భోజనము సాయంకాలం బట్టర్ మిల్క్ అందజేసినారు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాన్ని చేస్తూ మా పిల్లలతో పాటు మమ్ములను కూడా ఆహ్వానించడం చాలా సంతోషకరంగా ఉంది మా పిల్లలకు మొదటి దశలోనే మీరు మంచి మెళు కువలు చెప్పడం ఇంకా ఆనందకరంగా ఉంది అని కొనియాడినారు.



# సిబ్బంది విధుల్లో అత్యు న్నత ప్రమాణాలు పాటించాలి : ఏసీపీ (ఏ.ఆర్.) ప్రతాప్

- కరీంనగర్ కమీషనరేట్‌లో ఏఆర్ సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం
- చిన్న పొరపాటుకు కూడా తావుండొద్దని సిబ్బందికి ఏసీపీ ఆదేశం




**కరీంనగర్ మే 23 (తెలంగాణ వాణి)**
ప్రజాప్రతినిధులు, వీఐపీల భద్రతతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో పీఎస్ఓలు, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది అత్యంత అప్రమత్తత, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలని కరీంనగర్ ఏఆర్ ఏసీపీ ప్రతాప్ ఆదేశించారు. శనివారం కరీంనగర్ కమీషన రేట్ కేంద్రంలోని తన కార్యాలయంలో ఏఆర్ సిబ్బందితో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రతాప్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రామాణిక విధానాలు ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. విభాగాల వారీగా ఆయన సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు:

**పీఎస్ఓలు వీఐపీల భద్రతనే ప్రథమ కర్తవ్యంగా భావించాలి**

ఆయుధాల నిర్వహణ,.రూట్ చెకింగ్, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి. వీఐపీల ప్రయాణ ప్రణాళికల గోప్యతను ఖచ్చితంగా పాటించాలి. బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ సాంకేతిక పరిజ్ఞానం, మానసిక దృఢత్వం, సమ యస్ఫూర్తితో పనిచేయాలి. ఈ విభాగంలో జరిగే చిన్న పొరపాటైనా తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉన్నందున అత్యంత జాగ్రత్త వహించాలి. డాగ్ స్క్వాడ్ హ్యాండ్లర్లు తమ శునకాల పట్ల ప్రేమ, ఓపికతో వ్యవహరిస్తూ వాటి ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాలి. "హ్యాండ్లర్ మెదడు -- కుక్క ముక్కు"సమన్వ యంతోనే ఆపరేషన్లు విజయ వంతమవుతాయి. వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణే విజయా నికి మూలమని,ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్య తగా పనిచేయాలని ఏసీపీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (అడ్మిన్) రజినీ కాంత్,ఆర్ఎస్సైలు నీలవేణి రాజు,కార్తీక్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం తప్పుడు వాక్యాలు చేయడం సరికాదు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్ అభియోగం**

**జగిత్యాల/బుగ్గారం:23 మే (తెలంగాణ వాణి విలేకరి )**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్య లేకుండా బుగ్గార మండల కేంద్రాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ సందర్శించిన విషయం అందరికీ తెలిసిందే అయినప్పటికీ కూడా బి ఆర్ ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కొరకు రైతులను తప్పుదోవ పట్టించడానికి చేసే ప్రయత్నం సరికాదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్ పేర్కొన్నారు. శనివారం చిన్నాపూర్ గ్రామం వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడుతూ దాదాపు 90 శాతం ధాన్యం కొనుగోలు అయి మిల్లర్లకు తరలించడం జరిగిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం కోసమే పనిచేస్తుంది, ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని బుగ్గారం మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాలలో దాదాపు 90% ధాన్యం కొనుగోలు జరిగి మిల్లర్లకు తరలించడం జరిగిందని స్పష్టం చేశారు. గత పది ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల గొంతు కోయడానికి వరి ధాన్యం తప్పా, తాలు కట్టింగ్ ఆనవాయితీగా తీసుకువచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ స్థానిక నాయకులు ఎప్పుడైనా కొనుగోలు కేంద్రాలను సందర్శించిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు, ప్రతి కొనుగోలు కేంద్రాన్ని మా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శిస్తూ ఎప్పటికప్పుడు అధికారులను ఆదేశిస్తూ ధాన్యం తరలించాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగవద్దని సూచిస్తున్నారు.

# ఎరువుల విక్రయ కేంద్రాల తనిఖీ.

**మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్.**

**ఇబ్రహీంపట్నం మే 23 (తెలంగాణ వాణి విలేకరి)**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎరువుల విక్రయ కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి ఎ. రాజ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఎరువుల నిల్వలు, అమ్మకాల రికార్డులు, స్టాక్ రిజిస్టర్,రైతులకు ఎరువుల పంపిణీ విధానాన్నిపరిశీలించారువ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఎరువులు విక్రయించాలని,ఎలాంటి అక్రమ నిల్వలు లేదా అధిక ధరలకు అమ్మకాలు చేయరాదని డీలర్లకు సూచించారు. అలాగే రైతులకు అవసరానికి అనుగుణంగా మాత్రమే ఎరువులు అందించాలని, ప్రతి అమ్మకాన్ని తప్పనిసరిగా రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు.ఎరువుల దుకాణాల్లో సరైన బోర్డులు ప్రదర్శించడంతో పాటు స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీల ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని మండల వ్యవసాయ అధికారి ఎ.రాజ్ కుమార్ తెలిపారు.

# మూడు కోట్ల 66 లక్షల లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, మే 23, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
పటాన్ చెరు నియోజకవర్గం అమీన్పూర్ డివిజన్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని వివిధ కాలనీలు, విలీన గ్రామాలలో 3 కోట్ల 66 లక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు పటాన్ చెరు సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శనివారం నాడు శంకుస్థాపన చేశారు. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న బీరంగూడ, అమీన్పూర్ డివిజన్ల పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఆయన తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకుల ద్వారా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ



ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పలువురు పాల్గొన్నారు.

# అనుమతిలేకుండా నడుస్తున్న నారాయణ జూనియర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

**యుఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్**

**సంగారెడ్డి ,మే 23 ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ అనుమతి లేకుండా నడుపుతున్న జూనియర్ కళాశాల భవనాన్ని తక్షణమే మూసివేయాలనీ యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతులు మరియు సంబంధిత విద్యా శాఖ గుర్తింపు లేకుండా కళాశాలలను నిర్వహించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలు తమ వ్యాపార ప్రయోజనాల కోసం నిబంధనలను ఉల్లంఘిస్తూ కళాశాలలను నిర్వహిస్తున్నాయని ఆయన ఆరోపించారు.



ఇలాంటి అక్రమంగా నడుస్తున్న విద్యాసంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ఇంటర్ బోర్డు అధికారి గోవిందరావు కనీసం, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదు అన్నారు, డిఐఈఓ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కానీ ఆ కార్పొరేట్ కళాశాలలకు మొత్తం వత్తాసు పలుకుతూ అవినీతికి పాల్పడుతున్న డి ఐఈఓ పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలిఅని, డీఐఈఓ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు గుర్తింపు లేకుండా నడుస్తున్న నారాయణ జూనియర్ కళాశాల భవనాన్ని వెంటనే మూసివేసి, యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవితేజ, నాయకులు సందీప్, రాజశేఖర్ ,రాము తదితరులు పాల్గొన్నారు.

# దొంగలను పట్టించిన సీసీ కెమెరా

- ఆ ఒక్క విజువల్ ఖరీదు అరకేజీ బంగారం
- 15 రోజుల్లోనే దొంగల గుట్టురట్టు
- రూ.50 లక్షల బంగారం రికవరీ
- తాళం వేసిన ఇల్లే టార్గెట్
- బుద్ధి మారలేదు దొంగతనం మానలేదు
- 22 వ కేసుతో జైలు ఊచలు
- బాధితుల చెంతకు అరకేజీ బంగారం
- స్వయంగా అందజేసిన ఏసిపి శ్రీనివాస్

**పటాన్ చెరు, మే 23 (తెలంగాణ వాణి రిపోర్టర్):**
సీ సీ కెమెరా పెద్ద దొంగ తనాన్ని బయట పెట్టింది. పోలీసుల కథనం మేరకు అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని బంధం కొమ్ము హిల్ టాప్ హోమ్స్ కాలనీలో నివసిస్తున్న వెంకటరమణ, భవాని అనే దంపతుల ఇంట్లో గత నెల 14 వ తేదీన 50 లక్షల విలువైన సొమ్ము అపహరణ కు గురైంది. సమయం చూసి స్కెచ్ బాధితుల కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయాన్ని ఆసరా చేసుకుని ఇల్లు తాళం వేసి ఉండటానికి గమనించిన దుండగుడు పక్కా ప్లాన్ తో లోపలికి చొరబడ్డారు. ఇంట్లో దాచి ఉంచిన దాదాపు రూ.50 లక్షల విలువ చేసే అరకేజీ బంగారం దోచుకెళ్లారు. వెంటనే బాధితులు అమీన్ పూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరానే ప్రధాన ఆధారంగా చేసుకుని



దర్యాప్తు ప్రారంభించారు. బంధం కొమ్ము హిల్ టాప్ హోమ్స్ కాలనీలో జరిగిన భారీ దొంగతనం, కేసులో సీసీ కెమెరా ఇచ్చిన క్లూ తో రంగంలోకి దిగిన అమీన్పూర్ క్రైమ్ టీం దొంగ దారి, మళ్లించే లోపే అతన్ని స్థావరాన్ని ముట్టడించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. 15 రోజుల సుదీర్ఘ వేట అనంతరం ఆ ఒక్క క్లూస్ ఆధారంగా పోలీసులు రాత్రింబవళ్లు, శ్రమించి నిందితుడిని ప్రయాణ మార్గాన్ని అతని నెట్వర్క్ జల్లెడ పట్టారు. కంటిమీద కునుకు లేకుండా సరిగ్గా 15 రోజుల్లోనే దొంగను పక్కా స్కెచ్ తో అరెస్ట్ చేశారు. నిందితుడిని విచారించగా దొంగలించిన అర కేజీ బంగారని దాచిన చోటును ఒప్పేసుకున్నాడు. దీంతో పోలీసులు ఎలాంటి ఆలస్యం లేకుండా 50 లక్షల విలువ అయిన బంగారాన్ని సురక్షితంగా రికవరీ చేశారు. దొంగలించిన అరకేజీ బంగారానికి నిందితుడు. నుండి



ఏ సి పి శ్రీనివాస్ స్వాదీనం చేస్తున్నారు. శనివారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ..టెక్నాలజీ ఆధారంగానే ఈ కేసు పరిష్కారం అయిందన్నారు. సీసీ కెమెరాలు మూడో కన్ను వలె పనిచేస్తున్నాయని తెలిపారు. కాలనీ వాసులు భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించకుండా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. మహబూబ్ నగర్ కు చెందిన శివ ఇందులో ప్రధాన పాత్ర పోషించారని చెప్పారు. అతనిపై ఇప్పటికే చాలా కేసులు ఉన్నాయన్నారు. ఈ కేసుతో 22 వ కేసు నమోదు చేసి జైలుకు తరలించినట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సిఐ నరేష్, క్రైమ్ టీం సిఐ సత్యనారాయణ, దశరథ్, మహేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ మున్సిపాలిటీలో మినీ స్టేడియం, పార్కులు ఏర్పాటు చేయాలి

- ఇండ్ల నంబర్ల సమస్యను పరిష్కరించాలి
- మెట్టు శ్రీధర్

**పటాన్ చెరు, మే 22,(తెలంగాణ వాణి రిపోర్టర్):**
ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజా ప్రయోజనాల కొరకు మినీ స్టేడియం, పార్కులను ఏర్పాటు చేయాలని, నానాటికీ పెరిగి పోతున్న ప్రభుత్వ రోడ్ల ఆక్రమణలను అడ్డుకోవాలని, అలాగే తీవ్ర గందర గోళంగా మారిన కొత్త ఇండ్ల నంబర్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని నవభారత్ నిర్మాణ్ యువసేన అధ్యక్షుడు, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు. శనివారం నాడు ఆయన మున్సిపల్ కార్యాలయం లో కమీషనర్ వెంకట కిషన్ రావును కలిసి ఈ మేరకు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ?ఈ సందర్భంగా మెట్టు శ్రీధర్ మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపాలిటీ శర వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, స్థానిక యువతకు, విద్యార్థులకు, క్రీడల్లో రాణించడానికి, శారీరక దృఢత్వాన్ని



పెంపొందించుకోవడానికి కనీసం ఒక్క ఆట స్థలం లేదా మినీ స్టేడియం కూడా లేకపోవడం విచారకరమన్నారు. అదేవిధంగా వృద్ధులు, మహిళలు, పిల్లలు సాయంత్రం వేళల్లో మానసిక ఉల్లాసం కొరకు గడపడానికి, వ్యాయామం చేయడానికి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ స్థలాలను గుర్తించి వెంటనే పార్కులను ఏర్పాటు చేయాలని కోరారు. ?మున్సిపాలిటీలో ఇంటి నెంబర్ల సమస్య వల్ల స్థానిక ప్రజలు ఆధార్ కార్డ్, ఓటర్ ఐడీ, కరెంట్ కనెక్షన్లు మరియు వివిధ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునేటప్పుడు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని మండిపడ్డారు. ఈ ఇండ్ల నంబర్ల సమస్యను మున్సిపల్ రెవెన్యూ విభాగం తక్షణమే సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. మరో వైపు మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో కొంతమంది వ్యక్తులు నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేకుండా ప్రభుత్వ రోడ్లను, ఖాళీ స్థలాలను ఆక్రమించి అక్రమంగా భవన నిర్మాణాలు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివల్ల రోడ్లు ఇరుకుగా మారి తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ మున్సిపాలిటీ చట్టం ప్రకారం అధికారులు స్పందించి, తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి రోడ్లపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు.

# జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పరకాల వంశీ, ప్రధాన కార్యదర్శిగా గుర్రపు శ్రీనివాస్

**హుస్నాబాద్ మే 23 (తెలంగాణ వాణి ఆర్ సి)**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జె.ఎస్.ఎస్) జిల్లా స్థాయి సమావేశం అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో నిర్వహించబడింది. ఈ సమావే శానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఈసీ మెంబర్ ఎల్.దేవేందర్ నాయక్ సమక్షంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా పరకాల వంశీ కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గా గుర్రపు శ్రీనివాస్ నియమితులయ్యారు. వీరితో పాటు ఉపాధ్యక్షుడి గా కొయ్యడ అనిల్ కుమార్, సహాయ కార్యదర్శిగా ఎం. దామోదర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొత్త పూర్ణచందర్, కోశాధికారిగా కాపర్తి శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా గొర్ల విజయకుమార్, వికాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఈసీ మెంబర్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర నాయ కత్వం అందించిన ఆదేశాల మేరకు ఈ నూతన కమిటీని ఏర్పా టు చేయడం జరిగిందని, ఈ రోజు నుంచే ఈ కమిటీ జిల్లాలో అధికారికం గా తన విధులను ప్రారంభిస్తుందని ప్రకటించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం జె.ఎస్.ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు,



హెల్త్ కార్డుల మంజూరు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం ద్వారా సాధించుకోవడంలో ఈ సంఘం ముందుంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చే అక్రిడేషన్ కార్డులతో సంబంధం లేకుండా, క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి వర్కింగ్ జర్నలిస్టు హక్కుల రక్షణ కోసం జె.ఎస్.ఎస్ ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తుందని ఆయన వివరించారు.తమకు ఈ బాధ్యతలను అప్పగించి నందుకు నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు, దేవేందర్ నాయక్ సంయుక్తంగా జె.ఎస్.ఎస్ జాతీయ అధ్యక్షులు మాసాని కృష్ణారెడ్డికి, రాష్ట్ర అధ్యక్షులు తక్కలపల్లి రవీంద్రరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నూతన కమిటీ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా, వారి వృత్తి పరమైన భద్రతకు పెద్దపీట వేస్తూ పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాముఖ్యత కలిగిన సమావేశంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన జర్నలిస్టుల సంక్షేమ సంఘం నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రపంచ తెలుగు మహాసభలకు ఆహ్వానం

**పటాన్ చెరు, మే 23, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ఏడవ ప్రపంచ తెలుగు మహాసభలు జూన్ 6 , 7 తేదీలలో జరగబోయే కార్యక్రమానికి పటాన్ చెరు నియోజకవర్గ పరిధి జిన్నారం మండలం లోని కోడకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పని చేస్తున్న తెలుగు భాష ఉపాధ్యాయుడు సహజకవి మొగలిమాల కు ఆహ్వానం అందింది. గతంలో డిసెంబర్, 2017 లో హైదరాబాద్ లో జరిగిన తెలుగు మహాసభల్లో సైతం పాల్గొని ఆనాటి ముఖ్యమంత్రి కే సి ఆర్ చేతుల మీదుగా జ్ఞాపిక , ప్రశంసా పత్రం, నగదు బహుమతి, తెలంగాణ ఉత్తమ కవి అవార్డు, తో పాటు శాలువాతో సన్మానం పొందారు కవి మొగలిమాల. అరుదైన ఈ కార్యక్రమంలో పాల్గొన బోతున్నందుకు జిన్నారం మండల విద్యాధికారి విజయ కుమార్ పీ ఆర్ ఎస్ యు టీ ఎస్ సంఘ నాయకులు అనిల్ కుమార్, పవన్ రాజ్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు భాస్కర్ గౌడ్, ఉపాధ్యాయులు చంద్రయ్య, దేవదానం, మునీరుద్దీన్, సత్య శ్రీవాణి, మంజుల, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## సెంట్రింగ్ కాంట్రాక్టర్లకు సంపూర్ణ మద్ధతు ఉంటుంది

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, మే 23 (తెలంగాణ వాణి)**
నగరంలోని ఇందిరాపార్క్ వద్ద గల ధర్నా చౌక్ వద్ద "గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు" ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన "సెంట్రింగ్ పని బంద్" ధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ హాజరై ధర్నాకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకమత్యమే మహాబలమని, సెంట్రింగ్ కార్మికుల ంతా ఒకతాటిపై ఉండి సమస్యల పరిష్కారానికి పోరాడినప్పుడే వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారమవుతాయన్నారు. భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికులకు కార్మిక శాఖ నుంచి శాశ్వత గుర్తింపు కార్డుతో పాటు 55 సంవత్సరాలు నిండిన ప్రతీ కార్మికుడికి 3000 రూపాయల పెన్షన్ సదుపాయాన్ని కల్పించాలి. భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుడికి ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్య సదుపాయం కల్పించాలి. నిర్మాణ సమయంలో ప్రమాదవశాత్తు మరణించిన భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికులకు కార్మిక శాఖ నుంచి ప్రభుత్వవారి చెల్లించి నష్టపరిహారాన్ని 20 లక్షలకు పెంచాలి. సంక్షేమ బోర్డుతో సంబంధం లేకుండా సెంట్రింగ్ కార్మికుడు ప్రమాదాల బారిన పడితే పోలీస్ స్టేషన్లో నమోదైన ఎఫ్ఐఆర్ ప్రామాణికంగా చేసుకొని నష్టపరిహారం చెల్లించాలన్నారు. సెంట్రింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామని, సెంట్రింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించేంత వరకు బిఆర్ఎస్ పార్టీ వారికీ మద్దతుగా నిలిచి సెంట్రింగ్ కార్మికుల సమస్యలపై పోరాడేందుకు టిఆర్ఎస్ పార్టీ వారికి మద్దతుగా ఉంటుందన్నారు.

## ఫస్ట్ క్రై స్మార్ట్ బీస్" ప్రీ స్కూల్, డే కేర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, మే 23 (తెలంగాణ వాణి)**
నిజాంపేట్ సర్కిల్ పరిధి బాచుపల్లిలోని రేణుక ఎల్లమ్మ కాలనీలో రంజిత్ గౌడ్ పాలమాకుల, సుమ బండారి , ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఫస్ట్ క్రై స్మార్ట్ బీస్" ప్రీ స్కూల్, డే కేర్ స్కూల్ ను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ జోనల్ మేనేజర్ రవి, అకాడమిక్ మేనేజర్ కళ్యాణి, ఆపరేషన్ హెడ్ శ్రీనివాస్, పవన్, సెంటర్ మేనేజర్లు శ్వేత కోగంటి, ప్రసన్న లక్ష్మి, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ ఆగం రాజు, మాజీ కౌన్సిలర్ శంబిపూర్ కృష్ణ, కార్పొరేటర్లు రవి కిరణ్, బాలాజీ నాయక్, చందు ముదిరాజ్, కో ఆప్షన్ సభ్యులు సలీం, సతీష్, నాయకులు వేణు గౌడ్, బొబ్బ శ్రీనివాస్, మహమ్మద్ సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాలు పంపిణీ చేసిన సర్పంచ్ కొల్లు పుల్లమ్మ

**అలిమ్కో సంస్థ చేయూత అభినందనీయం**



**చిలుకూరు మే 23( తెలంగాణ వాణి జిల్లా బ్యూరో )**
సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల భవిత, కేంద్రంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అలిమ్కో సంస్థ వారి ఆధ్వర్యంలో చిలుకూరు మండల సమగ్ర శిక్ష ఉపాధ్యాయ బృందం వారి సహకారంతో గత ఆరు నెలల క్రితం నిర్వహించిన క్యాంపులో చిలుకూరు మండలం నుండి 15 మంది శారీరక వికలాంగత్వం కలిగినటువంటి ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ఉపకారణాల కొరకు గుర్తించడం జరిగింది. ఇందులో భాగంగా అలిమ్కో సంస్థ పంపించినటువంటి 6 గురికి వీల్ చైర్ లు, 3 రోలెటర్ లు, 3 హియరింగ్ ఎయిడ్ లు,3 మస్జిద్ కిట్ ల ను శనివారం మండల విద్యాధికారి గుజ్జుల నర్సిరెడ్డి, సర్పంచ్ కొల్లు పుల్లమ్మ చేతులు మీదుగా పిల్లలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొల్లు నాగయ్య,చిలుకూరు ఎమ్ పి పి ఎస్ ఉపాధ్యాయులు శ్రీను, రామారావు, ఐ ఇ ఆర్ పి, సుమలత,పద్మ ఎమ్ ఆర్ సి సిబ్బంది పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# సత్వరమే వీధికుక్కలను తరలించాలి

**జగిత్యాల 50 వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ములస్తం లావణ్య మహేష్**

**జగిత్యాల:మే 23 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
సత్వరమే వీధికుక్కలను పట్టించి పట్టణం నుండి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని జగిత్యాల 50 వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ములస్తం లావణ్య మహేష్ జగిత్యాల మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ములస్తం లావణ్య మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని అనేక వార్డులలో గల వీధికుక్కలకు చర్మవ్యాది సోకి విచక్షణా రహితంగా వృద్ధులు, పిల్లలు, మహిళలపై దాడి చేస్తూ, కాటు వేస్తున్నందున ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.జగిత్యాలలోని అనేక వార్డులలో వీధి కుక్కలు బెడద ఉందని, వాటికి ప్రస్తుతం మాంజ్ సార్కోపిక్ మాంజ్ లాంటి వ్యాధుల బారిన పడ్డాయన్నారు. సూక్షజీవి వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుందని, దీని వల్ల కుక్కలు నిరంతరం గోక్కుంటూ చర్మాన్ని కొరుక్కుంటున్నాయన్నారు. జుట్టు రాలడం, చర్మం ఎర్రబడి పొలుసులుగా మారుతుందన్నారు. వీధిక్కుల వల్ల చర్మవ్యాధులతో ఉండడం వలన అనేక వార్డులలో ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారని లావణ్య వెల్లడించారు. పాఠశాలకు వెళ్ళే విద్యార్థిని విద్యార్థులు, మహిళలు, వృద్ధులు అనేక రోజుల నుండి వివిధ వార్డులలో ప్రజలు



మున్సిపాలిటి ఫిర్యాదు చేసినా, పత్రికల ద్వారా తెలియజేసినా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు.పొరుగు పట్టణాలకు వెళ్ళి రాత్రి వారి ఇళ్ళకు చేరుకోవాలంటే అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకోవాల్సి వస్తుందన్నారు. రాత్రి పూట అత్యవసర పరిస్థితుల్లో వీధుల్లో నడవాలంటే కుక్కలు ఎక్కడి వచ్చి దాడిచేస్తాయోనని భయం,భయంతో పట్టణ ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారని తెలిపారు. కొన్ని సందర్భాలలో పట్టపగలే వింతవింతగా ప్రవర్తిస్తూ, మూకుమ్మడిగా వెంటపడుతున్నా యన్నారు. ఆ సమయంలో ఎక్కడి పరిగెత్తలేక, వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలియక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. మున్సిపల్ మొదటి సమావేశంలో కమిషనర్ కు లిఖిత పూర్వకంగా దరఖాస్తు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాని ఇంతవరకు ఏలాంటి స్పదన లేక పోవడం చాల బాధాకరం అని ఆందోళన వ్యక్తం చేశారు. 2024లో టి.ఆర్.నగర్ లో 30 లక్షలలతో వీధి కుక్కలకు ఒక భవనం నిర్మాణం నిర్మించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా కుక్కల కుటుంబ నియంత్రణ కొరకు గత కౌన్సిల్లో ఒకొక్క కుక్కకు రూ.1450 చొప్పున 70 లక్షలకు రూపాయలు కేటాయించి అందులో ఎంత ఖర్చు చేశారో అధికారులకే తెలియాలని అన్నారు. ఈ అంశంపై అనేకసార్లు పత్రికల్లో రావడం జరిగిందని, కాని కుక్కల కుటుంభ నియంత్రణ మాత్రం జరుగలేదన్నారు. వాటి సంతతి అంతకంతకు పెరుగుతూనే ఉందని, అనేక వార్డులలో వార్డు ఎన్ని ప్రచారానికి పోయిన అభ్యర్థులు అందరికి కూడా ప్రధానంగా కుక్కల బెడదగా ఉందని, పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఓట్లు అడిగినది వాస్తవం అని అన్నారు. అతి కొద్ది రోజులలో పాఠశాలలు, కళాశాలలు, ప్రారంభం అవుతున్న కారణంగా తొందరగా ఏలాంటి పొరపాట్లు లేకుండా, అవినీతి తావు లేకుండా వీధికుక్కలను పట్టించి పట్టణం నుండి తరలించి పట్టణ ప్రజల అతి ముఖ్యమైన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని 50 వార్డు కౌన్సిలర్ ములస్తం లావణ్య మహేశ్ శనివారం నాడు జగిత్యాల మున్సిపల్ కమిషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

# నేటి విద్యార్థులు భవిష్యత్ తరాలకు పునాదులు

**జమాతే ఇస్లామి హింద్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు షాదిక్ అహ్మద్**

**భద్రాచలం మే 23 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జమాతే ఇస్లామి హింద్ భద్రాచలం.సారపాక శాఖ మరియు ఎస్ ఐ ఓ శాఖ ఆధ్వర్యంలో మే 20, 21, 22 తేదీలలో విద్యార్థులకు భద్రాచలం జామా మసీదు నందు ఉచిత సమ్మర్ క్యాంప్ రెసిడెన్సియల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమ్మర్ క్యాంప్ ముఖ్య ఉద్దేశం ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని గంజాయి, మద్యం వంటి మాదక ద్రవ్యాల ప్రభావం. స్మార్ట్ ఫోన్ల ప్రభావం పైన అవగాహన కల్పిస్తూ తల్లిదండ్రుల పట్ల గౌరవ, మర్యాదలు నైతిక విలువలు పెంపొందే విధంగా విద్యార్థులకు సెమినార్ల ద్వారా మూడు రోజులు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నైతిక విలువలు మరియు ధార్మిక జీవితం ఈ రెండు మనిషి జీవితానికి చాలా విలువైనవి అని జమాతే ఇస్లామి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు షాదిక్ అహ్మద్ తెలియజేశారు. విద్యార్థులు తల్లి దండ్రుల పట్ల వినయ విధేయతతో ఉండాలని చదువుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని భవిష్యత్తు ప్రణాళిక లో లక్ష్యంతో ముందుకు సాగాలని ఖురాన్ మరియు ప్రవక్త ముహమ్మద్ (స అ స ) బోధనలు ఇలాంటి ఎన్నో విషయాలు నేర్పిస్తున్నాయని జమాతే ఇస్లామి జిల్లా అధ్యక్షులు తజుద్దీన్ ప్రసంగిచారు. ఈ శిక్షణ తరగతులలో భద్రాచలం మరియు బూర్గంపహాడ్, చర్ల, సారపాక చుట్టుప్రక్కల గ్రామాలనుండి విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని భద్రాచలం పట్టణ ప్రముఖులు ఆర్థిక సహాయం అందిస్తూ భద్రాచలంలోని అన్ని మజీద్ కమిటీలు సహాయ సహకారాలు అందిస్తూ మూడు రోజుల సమ్మర్ క్యాంపును విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం లో జమాతే ఇస్లామి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాధిక్ అహ్మద్, జిల్లా అధ్యక్షులు తజ్జుద్దీన్, షరీఫ్, భద్రాచలం జమాత్ అమీరే ముఖామి మునాఫ్ సారపాక అమీరే ముఖామి జహీర్, జమాత్ కార్యకర్తలు. ఎస్ ఐ ఓ పట్టణ శాఖ అసదుల్లా రాష్ట్ర ఎస్ ఐ ఓ శాఖ అధ్యక్ష కార్యదర్శులు మరియు భద్రాచలం లోని అన్ని మసీద్ కమిటీలు పాల్గొన్నారు

# సైడ్ డ్రైన్లు అన్యాక్రాంతం..!

- **ఇష్టానుసార ఆక్రమణలు.. మట్టితో పూడ్చివేతలు..!**
- **మురుగు నిల్వలతో దోమల బెడద.. ప్రజల ఆందోళన**
- **పట్టించుకోని అధికారులు.. మాకు సంబంధం లేదంటున్న పాలకవర్గం**

**నడిగూడెం మే 23 (తెలంగాణ వాణి పత్రిక)**
మండల పరిధిలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో ప్రధాన రహదారికి ఇరువైపులా లక్షల వ్యయంతో సుమారు రెండు కిలోమీటర్ల మేర సైడ్ డ్రైన్లను 15 నెలల క్రితం నిర్మించారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య రూపుమాపాలనే ఉద్దేశంతో నిర్మించిన ఈ డ్రైనేజీలు కేవలం ఒక సంవత్సర కాలంలోనే పూర్తిగా అన్యాక్రాంతానికి గురవుతున్నాయి. కొందరు వ్యక్తులు తమ ఇళ్ల ముందు ఉన్న డ్రైన్లను ఇష్టానుసారంగా ఆక్రమించుకుని మట్టితో పూడ్చి వేస్తున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు. మురుగు నీరు ప్రవాహం ఎక్కడికక్కడ తెలిసిపోవడంతో దుర్వాసనతో పాటు







దోమల వ్యాప్తి పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దోమల వ్యాప్తి వల్ల అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వర్షం పడితే పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వ నిధులతో నిర్మించిన డ్రైన్లను కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఆక్రమించుకోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాలువలను మట్టితో పూడ్చి వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకోవడం వల్ల మురుగు ప్రవాహం నిలిచిపోయిందని స్థానికులు చెబుతున్నారు. అదేవిధంగా డ్రైన్ సమీపంలో సుమారు ఆరడుగుల ఎత్తులో ఉన్న విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ఫార్మర్ చుట్టూ మట్టితో చదును చేయడంతో ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. సమస్యలపై స్థానికులు పలుమార్లు గ్రామ పాలకవర్గం, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా, సమస్యపై స్పందించాల్సిన పాలనాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. "ఇది మా పరిధిలోకి రాదు" అంటూ పాలకవర్గ సభ్యులు బాధ్యత తప్పించుకుంటున్నారని ప్రజలు మండిపడుతున్నారు. వెంటనే డ్రైన్ల ఆక్రమణలను తొలగించి, మురుగు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై మండల పరిషత్ అభివృద్ధి అధికారి వివరణ నుంచి కోరేందుకు ప్రయత్నించగా వారు అందుబాటుకు రాలేదు.

### నిర్మించడం వరకే మా బాధ్యత నిర్వహణ పంచాయతీదే..

**వి. శివకుమార్ (ఆర్ అండ్ బి ఏ ఈ)**
ప్రధాన రహదారి నిర్మాణంతోపాటు కేఆర్సీపురంలో రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైన్ల నిర్మాణం కూడా పూర్తి చేశాం. వాటి నిర్వహణ సంబంధిత గ్రామపంచాయతీ పరిధిలోని ఉంటుంది. సంవత్సర క్రితమే మురుగు కాలవల పనులు పూర్తయ్యాయి. వాటిని ప్రత్యేకంగా గ్రామపంచాయతీకి అప్పగించే పద్ధతి ఎక్కడ లేదు.

# నాలుగు సంవత్సరాలు గడుస్తున్న నేటికి రాని సిసి బిల్లులు.!

**-కోహెడ తాజమాజి ఎంపీటీసీ ఖమ్మం స్వరూపవేంకటేశం**

**కోహెడ :మే 23(తెలంగాణ వాణి విలేకరి)**
ప్రజాప్రతినిధులై ప్రజలకు సేవచేస్తూ గ్రామాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ పనులు చేస్తే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం దొందు దొందే అనే చందంగా చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా ప్రజాప్రతినిధులు అప్పులపాలై రోడ్డుపాలు చేసే స్థితికి నెట్టేశాయి చేసిన పనులకు ఎంబి రికార్డు పూర్తయి చెక్ ఇవ్వడానికి ముగ్గురు ఎంపిడిఓ లు మారిన నేటికి జవాబుదారీతనం లేని వ్యవహారంతో సిద్దిపేట జిల్లా కోహెడ ఎంపీటీసీతో పాటుగా మరో నలుగురు ఎంపీటీసీల బిల్లులు ఇవ్వడం లేదు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మండల పరిషత్ నిధుల నుండి వర్క్స్ చేసి బిల్లులు రాకుండా 4సంవత్సరాలుగా పడిగాపులు కాస్తున్న ఎంపీటీసీల ఆర్థిక కష్టాలను తీర్చేందుకు చొరవ చూపాలి మండల పరిషత్ కొత్త పాలకవర్గాలు వస్తే కానీ బిల్లులు రావడం



కష్టమే అంటున్న ప్రస్తుత ఎంపిడిఓ అసలు ప్రభుత్వం ఎంపీటీసీ ఎన్నికలు పేడుతుందో లేదో అయోమయ పరిస్థితుల్లో మా బిల్లులు ఎలా వస్తాయే నేటి ప్రభుత్వం సృష్టత ఇచ్చి చేసిన పనులకు బిల్లులు ఇప్పించాలని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఖమ్మం వేంకటేశం ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులను పత్రిక సమావేశం ద్వారా వేడుకొన్నారు.

## సరస్వతి అంత్య పుష్కారాలకు వెళ్లే ప్రయాణికులకు భద్రాచలం నుండి బస్సు సౌకర్యం

### భద్రాచలం డిపో మేనేజర్ జంగయ్య




**భద్రాచలం మే 23 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
భూపాలపల్లి జిల్లాలో జరిగే సరస్వతి అంత్య పుష్కరాలకుయి వెళ్లే ప్రయాణికులకు భద్రాచలం డిపో నుండి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ పి జంగయ్య శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి బస్సు ( డీలక్స్ ) ఈనెల 27న అనగా బుధవారం రాత్రి 10 గంటలకు భద్రాచలం బస్సు స్టాండ్ నుండి బయలు దేరి గురువారం ఉదయం పుష్కర స్నానం అనంతరం బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు భద్రాచలం చేరునని ఆయన అన్నారు. ఈ బస్సు కు టికెట్ ధర పెద్దలకు 1000/- రూపాయలు పిల్లలకు 600/- రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. కావున సరస్వతి అంత్య పుష్కరాలకు వెళ్లే ప్రయాణికులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరుతూ, ఇతర వివరాలకు 9553990399, 9390612253 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన అన్నారు.

## యువత అభివృదే రాష్ట్ర ప్రగతికి బలమైన పునాది : కలెక్టర్ అంకిత్




**కొత్తగూడెం మే 23 (తెలంగాణ వాణి)**
యువత అభివృదే రాష్ట్ర ప్రగతికి బలమైన పునాది అని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిరువహిస్తున్న యువజనోత్సవ వారోత్సవాల్లో భాగంగా నాలుగవ తారీకు ఖమ్మంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో భద్రాద్రి జిల్లాకు చెందిన 105 మంది యువతి యువకులు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భముగా శనివారం ఐడిఓసి కార్యాలయములో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొని వారికి కంపెనీ ప్రొవిజనల్ ఆఫర్ లెటర్ ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత అభివృదే రాష్ట్రానికి బలమైన పునాది అని కావున ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. అనంతరం సీఎం కప్ 2026 మరియు ఇతర క్రీడలలో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులకు, సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో పాల్గొన్న క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి, రామచంద్ర డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్ వనజ, వివిధ క్రీడా కోచ్లు నబి, కాసి హుస్సేన్, నాగేశ్వరరావు, మల్లికార్జున్, లగడపాటి రమేష్, వి శ్రీనివాస్, డానియల్ రాంబాబు, నవీన్, గిరి ప్రసాద్, నాగేంద్ర, జగన్నాథ్, ప్రమీల, రవి కిరణ్, అఖిల్, కార్యాలయం సిబ్బంది తిరుమలరావు, లక్ష్మణ్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో ప్రయివేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం.



**హుస్నాబాద్ మే 23 (తెలంగాణ వాణి ఆర్ సి)**
సిద్దిపేట జిల్లా ప్రయివేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు కంటే రాజు, జిల్లా కోశాధికారి వేల్పుల వెంకటస్వామి సభాధ్యక్షతన హుస్నాబాద్ డివిజన్ ప్రయివేట్ వ్యాయామ విద్య అసోసియేషన్ కార్యవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ డివిజన్ ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా సిహెచ్. శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులుగా పి. అరవింద్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జి. రాజిరెడ్డి, కోశాధికారిగా సిహెచ్. సంపత్, జాయింట్ సెక్రటరీలుగా కే. లక్ష్మీ నారాయణ, ఎస్. రాజేష్, కార్యవర్గ సభ్యులు గా వంశీ కృష్ణ, మహేష్, వంశీ, అజయ్ లను ఎన్నుకున్నారు.

## మైనారిటీ కాంగ్రెస్ కమిటీల్లో సేవలందించేందుకు దరఖాస్తుల ఆహ్వానం

### రేపు కొత్తగూడెంలో బయోడేటాల స్వీకరణ ఎస్కే అబ్బాస్ బేగ్




**కొత్తగూడెం మే 23 (తెలంగాణ వాణి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ కాంగ్రెస్ కమిటీతో పాటు మండల, పట్టణ మైనారిటీ కాంగ్రెస్ కమిటీల్లో వివిధ పదవుల్లో సేవలందించేందుకు ఆసక్తి, అర్హత, పార్టీ పట్ల అంకితభావం గల ముస్లిం మైనారిటీ నాయకులు, కార్యకర్తల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెలెక్షన్ కమిటీ పరిశీలకులు ఎస్కే అబ్బాస్ బేగ్ తెలిపారు. ఆసక్తి గలవారు తమ పూర్తి వివరాలతో కూడిన బయోడేటా, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను జతపరిచి ఈనెల 25వ తేదీ సోమవారం సాయంత్రం 4:00 గంటల నుంచి 6:00 గంటల వరకు కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయంలో తనకు స్వయంగా అందజేయాలని కోరారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, మైనారిటీల హక్కుల సాధనకు కట్టుబడి పనిచేసే ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అబ్బాస్ బేగ్ పిలుపునిచ్చారు. ముస్లిం మైనారిటీ సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గమనించాలని కోరారు.

# గీతా కార్మికులను ఆదుకోవాలి

- మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల:మే 23 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
కళ్ళు గీత కార్మికులను ఆదుకోవాలని మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం నర్సింగపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు కాలిపోయిన ఈత వనాన్ని మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింగాపూర్ గ్రామంలో ఈత తాటి వనం అగ్ని ప్రమాదం జరగడంతోని గీత కార్మికులు వారి వృత్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. చెట్లు కాలిపోవడంతో అవి మళ్లీ గీతకు రావాలంటే కనీసం 5 నుండి 6 సంవత్సరాలు పడుతుందన్నారు. ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం కొరకు కార్యక్రమాలు ప్రకటిస్తుందని, స్థలాలు కేటాయింపు చేస్తామని చెబుతున్న, ప్రభుత్వ స్థలాలు గ్రామాలలో కనుమరుగైపోయా యన్నారు. నర్సింగాపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 437 ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నదని, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి ఈ గ్రామానికి సంబంధం లేని అందరూ కూడా దురాక్రమానికి పాల్పడుతున్నారన్నారు. నర్సింగాపూర్ గ్రామస్తులు గీతా కార్మికులు వారికి వృత్తిపరంగా ఆదుకోవడం ప్రభుత్వం బాధ్యతగా భావించాలన్నారు. అగ్నికి ఆహుతి అయిన తాటి వనం



కానీ ఈతవనం కానీ తిరిగి పెంచుకోవడానికి ప్రభుత్వపరంగా 5 ఎకరాలు జీవో ఉన్నదన్నారు. స్థలం అందుబాటులో ఉందని, ఇక్కడ 10 ఎకరాలు ఇచ్చిన నష్టం లేదన్నారు. నర్సింగాపూర్ గ్రామంలో ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందని, గీత కార్మికులకు కల్పించే అవకాశం ఉన్న చోట ముందు ఒక ఐదు ఎకరాలు కేటాయించాలన్నారు. రెండు గ్రామాలకు సంబంధించి 100 కు పైన కుటుంబాలు ఇదే వనంపై ఆధారపడి ఉన్నారన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఎక్సైజ్ శాఖ కూడా అగ్ని ప్రమాదాన్ని పరిశీలించి ఒక 10 ఎకరాల భూమిని ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే మంజూరు చేయించాలని సంబంధిత శాఖకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి సూచించారు. బెల్ట్ షాపులతో గీతా వృత్తికి ప్రమాదం ఏర్పడిందన్నారు. నీర మంచిది.. ఈత కల్లు మంచిది.. నీరా కేఫ్ పెట్టాలి అని పత్రికలలో ప్రకటనకు పరిమితమయ్యాయన్నారు. గీత కార్మికుల ఉపాధి తోడ్పడేందుకు ఎక్కడ కూడా కేఫ్ లు పెట్టింది లేదన్నారు. కానీ నరసింగాపూర్ గ్రామంలో కనీసం 10కి తక్కువ బెల్టు షాపులు ఉండవని, ఆన్లైన్లో బుక్ చేసుకున్నట్టు ఫోన్ చేస్తే సప్లై చేస్తున్నారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు.అనుమతి పొందే వైన్ షాపులకు నిబంధనలు ఉంటాయని, బెల్ట్ షాపులకు నిబంధనలు లేవు.. 24 అవర్స్ ఆన్లైన్ సప్లై జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినట్టయితే బెల్టు షాపులు రద్దు చేస్తామని, గీతా కార్మికుల ఉపాధికి తోడ్పడడమే కాకుండా ప్రజా ఆరోగ్యం ప్రదానం అని అన్నారు. వైన్ షాప్ బెల్ట్ షాప్ లతో ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తుందో కానీ వైద్యపరంగా గ్రామాలలో లక్ష కోట్లకు పైగా ప్రతి సంవత్సరం నిరుపేద కుటుంబాలపై భారం పడుతుందన్నారు. వైన్స్ షాప్ బెల్ షాప్ పై పెట్టే దృష్టి గీతా కార్మికులపై పెట్టాలని, ఉపాధితో బాగుపడతారని జీవన్ రెడ్డి సూచించారు. గీత కార్మికులకు ప్రోత్సాహం అనేది కేవలం కాగితాలలో కనబడుతున్నదని, అది కార్యరూపంలో కనబడటం లేదన్నారు. గీత కార్మికుల ఉపాధిని ప్రోత్సహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు.

## యువత నైపుణ్యాలు పెంచుకుని ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు.

**నిర్మల్, మే:23(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శనివారం, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యోగ సాధనపై ప్రత్యేక కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమలోని నైపుణ్యాలను పెంపొందించుకుని, లభించే ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



పట్టణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన 40 మంది అభ్యర్థులకు జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా నియామక ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. జాతీయ స్థాయి యువ దినోత్సవాల్లో పాల్గొన్న 'పాటె మా ప్రాణం' సంగీత అకాడమీ కళాకారులను, జిల్లా నుండి జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. చిత్రలేఖనం, ఉపన్యాస పోటీల విజేతలకు, సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రతిభ చాటిన చిన్నారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ ఏడీ నరసింహారెడ్డి, ఐటీఐ ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వేముల సుభాష్



**జగిత్యాల/ బుగ్గారం: 23 మే (తెలంగాణ వాణి విలేకరి)**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం సిరికొండ గ్రామా ఉపసర్పంచ్ గజ్జెల విజయ్ వారి తండ్రి అయిన గజ్జెల రాజనర్సయ్య (విశాక్) వారు గత 5 రోజుల క్రితం దాడిలో గాయపడగా ఎడమచేతి పై భాగంలో నరాలు తెగి ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీ వేముల సుభాష్ బాధిత కుటుంబాన్నీ పరామర్శించారు.వారి యోగక్షేమాలు తెలుసుకొని 5000/-ఆర్థికసాయం అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పంచిత ధర్మరాజు మరియు ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాండ్ర అశోక్ రావ్ స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ గాలిపెల్లి రాజమల్లు మరియు గ్రామశాఖ అధ్యక్షులు కుంట మహేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సమీద్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో పట్టణ ప్రగతి
- 15వ వార్డులో నూతన డ్రైనేజీ నిర్మాణానికి కొలతలు

**వేములవాడ,మే 23 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
వేములవాడ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇందుకు ప్రజల భాగస్వామ్యం, సహకారం ఎంతో అవసరమని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. శనివారం పట్టణంలోని 15వ వార్డు పరిధిలో గల లాలపల్లి ప్రాంతంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన మురికి కాల్వ (డ్రైనేజీ) పనులకు మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి కొలతలు తీసుకున్నారు.ఈ కార్యక్రమాన్ని చైర్మన్ పుల్కం రాజు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక సహకారంతో వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకుంటున్నామని వివరించారు.పట్టణంలో ప్రధానంగా ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఇందులో భాగంగా తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ, పారిశుధ్య పనులను అత్యంత త్వరితగతిన పూర్తి చేస్తున్నట్లు స్పష్టం చేశారు.



రాబోయే రోజుల్లో లాలపల్లి పరిధిలో అంతర్గత రహదారులు, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా శాశ్వత ప్రాతిపదికన ఈ నూతన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎక్కడా నాణ్యత లోపించకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణ సుందరీకరణ, మౌలిక వసతుల కల్పనలో వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి పనుల నిర్వహణను విజయవంతం చేయాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ అనన్య, టిపో అన్వేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు....

**ఎస్పీ మహేష్ బి.గితే**

**రాజన్న సిరిసిల్ల,మే 23 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్షలు కూడా విధిస్తామని హెచ్చరించారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 85 మందిపై, అలాగే మద్యం తాగి వాహనాలు నడిపిన 50 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ప్రజల శాంతిభద్రతల పరిరక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా జిల్లా పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో ఎవరైనా మద్యం సేవిస్తే వారిపై నిరంతరం నిఘా ఉంచుతామని, అందులో భాగంగానే ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ముఖ్యంగా రాత్రి సమయాల్లో వెలుతురు తక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి, అక్కడ మరింత సమర్థవంతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ?రోడ్డు ప్రమాదాల అదుపునకు జిల్లా పరిధిలో ప్రతిరోజు వాహనాల



తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమయ్యే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్‌లను స్వాధీనం చేసుకుని, వాటి రద్దు కోసం సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని తెలిపారు.

## అఖిల తెలంగాణ సమాఖ్య రేషన్ డీలర్ల జిల్లా కమిటీ నియామకం

### అధ్యక్షుడిగా బజరంగ్‌లాల్ బహేతీ, ప్రధాన కార్యదర్శిగా బి. జగన్




**కొత్తగూడెం మే 23 (తెలంగాణ వాణి)**
అఖిల తెలంగాణ సమాఖ్య రేషన్ డీలర్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా బజరంగ్‌లాల్ బహేతీ, ప్రధాన కార్యదర్శిగా బి. జగన్‌లను రాష్ట్ర అధ్యక్షులు డి. రవీందర్ నియమించారు. అదేవిధంగా ఎస్ కే సాబీర్ పాషాని ప్రెసిడెంట్ గా ఎన్నుకు న్నారు. శుక్రవారం జరిగిన నియామకాలను రాష్ట్ర అధ్యక్షులు డి. రవీందర్ ప్రకటించారు. మిగతా కమిటీని త్వరలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు. జిల్లాలోని రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం నూతన కమిటీ కృషి చేస్తుందని పేర్కొన్నారు.నూతనంగా నియమి తులైన జిల్లా అధ్యక్షుడు బజరంగ్‌లాల్ బహేతీ, ప్రధాన కార్యదర్శి బి. జగన్‌లకు రేషన్ డీలర్లు, వివిధ సంఘాల నాయకులు శు భాకాంక్షలు తెలిపారు.

## పదోన్నతులతోపాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

### వరంగల్ పోలీస్ కమిషనర్




**హనుమకొండ:మే 23 (తెలంగాణ వాణి)**
పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగు తాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ సిటీ ఆర్మడ్ రిజర్వు విభాగంలో హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన బి.రాజేందర్ ప్రసాద్,కే రమణ చారి శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ మర్యాదపూర్వ కంగా కలుసుకొని మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అధికారు లు అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వర్తించా లని పేర్కొ న్నారు. అనంతరం పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లకు సీపీ చేతుల మీదుగా పదోన్నతి చిహ్నాన్ని యూనిఫారంపై అలం కరించారు.

## మా కుమారుడి వివాహానికి రండి

### మాజీ సీఎం కేసీఆర్ కు తమ కుమారుడి వివాహ పత్రిక ను అందజేసిన మాజీ ఎంపీ బోయనపల్లి వినోద్ కుమార్

**హైదరాబాద్ మే 23 (తెలంగాణ వాణి)**



తమ చిన్న కుమారుడు ప్రణయ్ వివాహ ఆహ్వాన పత్రికను బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు - శోభ దంపతులకు అంద జేసిన మాజీ ఎం.పీ.బోయి నపల్లి వినోద్ కుమార్ -డాక్టర్ మాధవి దంపతులు.ప్రణయ్ వివాహం డాక్టర్ రీతిక తో జూన్ 25 న గురువారం ఉదయం 7.41 గంటలకు జన్వాడాలోని కే. కన్వెన్షన్ లో జరుగనుంది.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో ప్రవీణ్ కుమార్





**నాగిరెడ్డిపేట మండలం మే 23:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని ఆత్మకూరు గ్రామంలో శనివారం రోజున ఉపాధి హామీ పనులను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. అలాగే మాసంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు . ఉపాధి హామీ కూలీలతో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ..... పనులను నిర్వహించే సమయంలో ఎండ తీవ్రతను బట్టి పనులను చేయాలని సలహా ఇచ్చారు . అధిక నీటిని సేవించాలని తెలిపారు . వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు వహించి పనులు చేయాలన్నారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా మాసంపల్లి గ్రామ సర్పంచ్ , గ్రామపంచాయతీ కార్యదర్శి , ఫీల్డ్ అసిస్టెంట్లు , ఉపాధి హామీ కూలీలు , తదితరులు పాల్గొన్నారు .

## వందేళ్ల తాటి వనం దగ్ధం..

- ఉపాధి కోల్పోయిన గీతా కార్మికులు
- ఆదుకోవాలని వేడుకలు



**ధర్మారం :మే 23 (తెలంగాణ వాణి)**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న సలంద్రి లో 100 ఏళ్ల క్రితం 11 ఎకరాల 10” గుంటల స్థలంలో ధర్మారం గీత కార్మికులు ఐక్యమత్యంతో తాటి ఈత వనంతో పాటు ఇప్ప చెట్లను నాటారు. తాటి, ఈత చెట్లను గీస్తూ కల్లును అమ్ముకుంటు అనేక మంది గీత కార్మికులు ఉపాధి పొందుతున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యానో, లేక నిత్యం అక్కడ మద్యం సేవించే మద్యం ప్రియులు సిగరెట్ తాగి పడేశారేమోగానీ శనివారం తాటి, ఈతవనం తో పాటుగా ఇప్పచెట్లు మంటల్లో పూర్తిగా దగ్ధమై బూడిదయ్యాయి. గీతా కార్మికులు పెద్ద ఎత్తున నష్టపోయి ఉపాధి కోల్పోయారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ దాగేటి రాజేశ్వరి గ్రామపంచాయతీ వాటర్ ట్యాంక్ తో మంటలను ఆర్పేందుకు చేసిన కృషి ఫలించలేదు. స్థానిక అధికారులు ఫైర్ ఇంజన్ తెప్పించగా అప్పటికే వనం పూర్తిగా బుడిగమయమైంది. ఈ ఘోర కలిని జీర్ణించుకోని గీతా కార్మికులు లబోదిబో మంటూ ఈ పాపం ఎవరిది అంటూ ఆరా తీస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఇకపై సలంద్రిలో మద్యం సేవించే మద్యం ప్రియులపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని గీతా కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన ఆర్.కొత్తగూడెం ప్రజాప్రతినిధులు



**చర్ల, మే 23 (తెలంగాణ వాణి)**
చర్ల మండలం ఆర్.కొత్తగూడెం పంచాయతీ ప్రతినిధులు ఆదివారం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు ని పరామర్శించారు. ఇటీవల కంటి ఆపరేషన్ అనంతరం ఇంటికి చేరిన ఎమ్మెల్యేను సర్పంచ్ తుర్రం రవికుమార్, ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, మరియు పంచాయతీ వార్డ్ సభ్యులు కలిశారు మరియు ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు.సమావేశంలో పంచాయతీ పరిధిలోని పలు గ్రామ సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చగా జరిగింది. సర్పంచ్ తుర్రం రవికుమార్ మాట్లాడుతూ, రానున్న వర్షాకాలం దృష్ట్యా డ్రైనేజీ సమస్యను ప్రత్యేకంగా వివరించారు. తక్షణ చర్యల ద్వారా సమస్య పరిష్కారానికి సహకరించాలని వారు అభ్యర్థించగా, ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకెళ్లనున్నట్టు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఇందుల రమేష్ బాబు, ఆర్.కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవికుమార్, ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, వార్డు మెంబర్ కారం సుధాకర్, వార్డు మెంబర్ కనితి రజిని, వార్డు మెంబర్ చింతకాయల స్వరూప్, వార్డు మెంబర్ చింతకాయల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక: జిల్లాలో ‘టూరిజం కిట్’ ఆవిష్కరణ

**ఆదిలాబాద్, మే : 23 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పర్యాటక రంగాన్ని మరింతగా ప్రమోట్ చేసేందుకు సిద్ధం చేసిన ప్రత్యేక ‘టూరిజం కిట్’ను జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పర్యాటక



ప్రాంతాల విశిష్టతను చాటిచెప్పేలా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ కిట్‌ను అత్యంత ఆకర్షణీయంగా రూపొందించడం జరిగిందని తెలిపారు. పర్యాటక రంగానికి సంబంధించిన సమగ్ర సమాచారంతో రూపొందించిన జిల్లా టూరిజం బుక్, పెన్ను, పేపర్ వెయిట్, కీ చైన్‌లతో పాటు టీ కప్పులపై ఉపయోగించే ప్రత్యేక కవర్లను ఈ కిట్ లో పొందుపరచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా పర్యాటక శాఖాధికారి రవికుమార్, డిఆర్డిఓ రవీందర్, డిఎంహెచ్ఓ. డా.నరేందర్ రాథోడ్ , మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో మహిళా వారోత్సవాలను విజయవంతం చేయాలి

**–కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల,మే 23 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు మహిళా వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, సమన్వయంతో ఈ మహిళా వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ఈ మహిళా వారోత్సవాలపై మహిళా, శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, మెప్మా శాఖల అధికారులతో శనివారం కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ మహిళా వారోత్సవాల సందర్భంగా రోజు వారిగా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. మే 25 వ తేదీన పోషకాహార మిషన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహార వంటకాల ప్రదర్శన ఏర్పాటు చేసి, సే నో టూ జంక్ ఫుడ్ పై అవగాహన,వంటల పోటీలతో పాటు గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పరీక్షలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే జిల్లాలోని



అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లోని వార్డులలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై అవగాహన కల్పించాలని అన్నారు.మే 26 వ తేదీన బాల్య వివాహాల నిర్మూలన తెలంగాణ లక్ష్యంగా బాల్య వివాహం – బతుకు ఆగం పేరుతో బాల్య వివాహాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పోస్టర్లు, పాంప్లెట్లు, గోడలపై చిత్రలేఖనం, తదితర ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు .బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే గ్రామాలను గుర్తించి, మత పెద్దలు, కల్యాణ మండపాల నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి,1098, 181 సేవలపై విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులకు సూచించారు.అలాగే నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వారికి పాస్ బుక్ లు అందజేసి, సన్మానం చేయాలని ఆదేశించారు.మే 27 వ తేదీన మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు,మహిళా సంఘాల సభ్యులకు లోన్ మేళా నిర్వహించాలని అన్నారు.మే 29 వ తేదీన జిల్లాలో నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, వీఓ భవనాలు, మెప్మా ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో క్యాంటీన్ ప్రారంభించాలని సూచించారు.ఈ నెల 30వ తారీఖున అమ్మ మాట అంగన్వాడి బాట పేరుతో అంగన్వాడి బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల నిండిన పిల్లలకు ప్రాథమిక పాఠశాలకు పంపించడానికి విద్యారంభ్ సర్టిఫికెట్లు అందజేయాలని సూచించారు.అలాగే కొత్తగా అంగన్వాడీ కేంద్రాలకు కొత్త పిల్లల్ని చేర్చుకోవడం, పిల్లల సంఖ్యను పెంచ డానికి చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే జిల్లా స్థాయిలో జిల్లా సమాఖ్య సమావేశం నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీ నారాయణ, సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ పాల్గొన్నారు.

# నిరుద్యోగ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం...

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**రాజన్న సిరిసిల్ల,మే 23 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
నిరుద్యోగ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని,యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రథమ ప్రాధాన్యత అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ వేదికగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళాను అధికారికంగా ప్రారంభించారు. నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ మేళాకు సుమారు 30 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై అభ్యర్థులను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణంలో గతంలో నిర్వహించిన జాబ్ మేళాలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.?ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం 99 రోజుల ప్రణాళికను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఇందులో



భాగంగానే ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేస్తున్నమని అన్నారు. నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, ఇప్పటివరకు రాష్ట్రంలో సుమారు 70 వేల ఉద్యోగాలను కల్పించామని అన్నారు. కేవలం ప్రభుత్వ రంగంలోనే కాకుండా, ప్రైవేట్ రంగంలోనూ పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టించాలనే సంకల్పంతోనే ప్రభుత్వం ఈ ఉద్యోగ మేళాలను నిర్వహిస్తోందని అన్నారు.?రాష్ట్రంలో త్వరలోనే గ్రూప్-1, టీచర్ పోస్టుల భర్తీ వంటి అనేక ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియలను చేపట్టబోతున్నామని అన్నారు. ఉద్యోగాలే కాకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలనుకునే యువతీ యువకులకు ప్రభుత్వం తరఫున సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తున్నామని, కొత్తగా పరిశ్రమలు స్థాపించాలనుకునే వారికి ప్రభుత్వం అన్ని వేళలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అలాగే మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేశామని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ మెగా జాబ్ మేళా ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



## రైతును రాజు చేసిన ఘనత కేసిఆర్‌దే

**దావ వసంత సురేష్....**

**రాయికల్: మే 23(తెలంగాణ వాణి):**
రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో శనివారం రోజున వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను బిఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పరిశీలించారు.ఆమె మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్లనే కల్లాల్లో ఎక్కడి ధాన్యం అక్కడే పేరుకుపోయిందని అన్నారు.గ్రామంలోని రైతులు కొనుగోలు చేయాలని ధర్నా చేసిన కూడా ఇక్కడున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారని దీన్నిబట్టి ప్రభుత్వానికి రైతులపై ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు పంట పండించడం ఒక ఎత్తు అయితే దాన్ని అమ్ముకోవడం ఇంకో ఎత్తు అవుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి వెన్నెముకైనటువంటి రైతును రాజు చేసిన ఘనత కెసిఆర్ ది అని,తెలంగాణ ఒక దేశానికి అన్నపూర్ణగా ఉన్నది అని అంటే అది కేసీఆర్ వల్లే అని అన్నారు.రైతును రాజు చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని, పంట చేతికొచ్చి అమ్ముకునే సమయమైన కూడా రైతుబంధు ఇంకా పూర్తిగా వేయలేదని రైతుబంధు సంగతేమో గాని చేతికొచ్చిన పంట కొనుగోలు చేయాలని రైతులు



వేడుకుంటున్నారని అన్నారు.మేము వడ్లు కొంటున్నాం ప్రణాళికతో ఉన్నామని పేపర్ ప్రకటనలే తప్ప క్షేత్రస్థాయిలో పని జరగడం లేదని అన్నారు.ప్రజా పాలన పేరిట దరఖాస్తులతో ప్రజలను మభ్యపెడుతూ ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర మేల్కొని ఎక్కడ వడ్లు ఉన్నాయో త్వరగా కొనుగోలు పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బర్కాం మల్లేష్,ఆనంద్ రావు,సుధాకర్,పాక్స్ చైర్మన్ రాజి రెడ్డి, సర్పంచ్ లు స్వామి రెడ్డి,గంగాధర్,మల్లారెడ్డి,జగదీశ్వర్ రెడ్డి ఆడెపు క్రిష్ణ,నందు నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి: మే,23(తెలంగాణ వాణి ప్రతినిధి )**
ఐడిఓసీ కార్యాలయంలో మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.
జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని, ఆరోగ్యంతో పాటు ఆలోచనా శక్తి కూడా దెబ్బతింటుందని అన్నారు. భావితరాలు డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి మంచి, చెడు పై సరైన అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ప్రభుత్వ ప్రైవేట్ హాస్టళ్లలో విద్యార్థుల అలవాట్లను పర్యవేక్షించాలని, విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల సరఫరా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, వాటి నియంత్రణకు పోలీస్, ఎక్సైజ్, విద్య, వైద్య, రెవెన్యూ, అటవీ తదితర శాఖలు



సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. మాదక ద్రవ్యాల రవాణా, సాగు, విక్రయాలు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిపి రామ్ రెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ప్రమోద్ కుమార్,ఏసీపీ లు కృష్ణ,రమేష్, కలెక్టరేట్ పర్యవేక్షకులు కుమారస్వామి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాలిసెట్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 21వ ర్యాంక్.

**పెద్దపల్లి: మే, 23(తెలంగాణ వాణి ప్రతినిధి )**
పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘనశ్యాందాస్ నగర్ గ్రామపంచాయితీ పరిధిలోని ప్రముఖ విద్యాసంస్థ యూనివర్సల్ నీట్, ఐఐటీ పౌండేషన్ హై స్కూల్ విద్యార్థి ఆదిత్యవర్మ పదవ తరగతిలో 10/10 జీపీఏ సాధించి ప్రతిభ కనబరిచాడు. అదేవిధంగా ఇటీవల నిర్వహించిన పాలిసెట్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 21వ ర్యాంక్ సాధించి పాఠశాలకు కీర్తి తీసుకొచ్చాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ ఇస్మాయిల్,



ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.



## గిరిజన గ్రామాల్లో పర్యాటక అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి : వాణి ప్రసాద్**

**భద్రాచలం, మే 23 (తెలంగాణ వాణి)**
పర్యాటక శాఖ తరఫున గిరిజన ప్రాంతాల్లో పర్యాటకులు అధికంగా సందర్శించే గ్రామాలను గుర్తించి, అక్కడ పూర్తి స్థాయి పల్లె వాతావరణం ప్రతిబింబించేలా అభివృద్ధి చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని పర్యాటక శాఖ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్లు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులతో “ధర్తీ జుగా” పథకం కింద గిరిజన ప్రాంతాల్లో హోమ్ స్టేలు అభివృద్ధి, ప్రాజెక్టుల అమలు, పర్యవేక్షణపై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్ బి ఎం, అడిషనల్ సెక్రటరీ సర్వేశ్వర్ రెడ్డి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాణి ప్రసాద్ మాట్లాడుతూ, గిరిజన గ్రామాల్లో పర్యాటకులకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో వాటర్ ఫాల్స్, దేవాలయాలు, గిరిజన సంస్కృతి, హార్టికల్చర్, గిరిజనుల ఆర్ట్ ఢ క్రాఫ్ట్‌కు సంబంధించిన చిన్న తరహా పరిశ్రమలు ఉండేలా చూడాలని అన్నారు. పర్యాటకులు గ్రామాలను సందర్శించినప్పుడు జీవం ఉట్టిపడేలా ప్రజల ఆతిథ్యం, పరిశుభ్రత, గ్రామ శానిటేషన్ మెరుగ్గా ఉండాలని పేర్కొన్నారు. నిరుద్యోగ గిరిజన యువతకు పర్యాటక స్థలాలపై అవగాహన కల్పించి, టూరిస్టు గైడ్‌లుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ మేరకు సంబంధిత ప్రతిపాదనలను ఈ నెల 28వ తేదీలోగా పర్యాటక శాఖకు పంపించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పీవో బి రాహుల్ మాట్లాడుతూ, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కారణంగా భద్రాచలానికి ప్రతిరోజూ భక్తులు, పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తున్నారని తెలిపారు. జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాలైన బెండలపాడు, కిన్నెరసాని, గోగులపూడి, బొజ్జిగుప్ప గ్రామాలను పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ బడులే పునాది : ఎంపీడీవో సుమన వాణి





**హసన్ పర్తి మే 23 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
హసన్ పర్తి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, బడిబాట కార్యక్రమం విజయవంతంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీమతి సుమనవాణి మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలే పునాది అని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత సదుపాయాలు, ప్రత్యేక కార్యక్రమాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థుల నమోదును పెంచాలని సూచించారు.జూన్ 3న ప్రతి గ్రామంలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఆమె కోరారు. సెన్సస్ విధులతో పాటు బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను అభినందించారు.మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో హసన్ పర్తి మండలం విశేష ప్రతిభ కనబర్చిందన్నారు. మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలల్లో 8 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయని తెలిపారు. ఈ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న జయగిరి గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లును ఎంపీడీవో,ఎంఈఓలు ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో డీఆర్డీఏ ఏపీఎం నారాయణ, జిల్లా ఇన్‌చార్జి సుమాదేవి, సర్పంచులు, ప్రధానోపాధ్యాయులు, ఐఆర్‌పీలు, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర ఎండలు, వడదెబ్బపై జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రజారోగ్య సూచనలు

**ఆదిలాబాద్, మే : 23 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**



ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా ఎండల తీవ్రత మరియు వేడి గాలులు అధికంగా ఉన్నందున, ప్రజలందరూ వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఎండల ప్రభావం అందరిపై ఉన్నప్పటికీ చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, ఒంటరిగా ఉండేవారు మరియు బహిరంగ ప్రదేశాల్లో శారీరక శ్రమ చేసే కార్మికులు ఎక్కువ ప్రమాదంలో ఉంటారని, కాబట్టి వీరి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ వేసవి కాలంలో ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు. అందుకోసం రేడియో, టీవీ, వాతావరణ శాఖ ద్వారా వచ్చే స్థానిక వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ ఉండాలన్నారు. సాధ్యమైనంత వరకు పగటిపూట ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని, గాలి వెలుతురు వచ్చే చల్లని ప్రదేశాలలో సమయం గడపాలని తెలిపారు. పగటి సమయంలో ఇంటి కిటికీలు, కర్టెన్లు మూసి ఉంచి, రాత్రి వేళల్లో చల్లని గాలి కోసం వాటిని తెరవాలని సూచించారు. అలాగే, బయట పనులను లేదా బహిరంగ కార్యకలాపాలను ఉదయం లేదా సాయంత్రం వంటి చల్లని వేళల్లోనే ప్లాన్ చేసుకోవాలని స్పష్టం చేశారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవడం వడదెబ్బ నుంచి తప్పించుకోవడానికి ప్రధాన మార్గమని వివరించారు. మీకు దాహం వేయకపోయినా సరే, వీలైనప్పుడల్లా తగినంత నీరు త్రాగాలని, ఎందుకంటే డీహైడ్రేషన్‌ను గుర్తించడానికి దాహం ఒక్కటే సరైన సూచిక కాదని పేర్కొన్నారు. ప్రయాణాలు చేసేటప్పుడు తప్పనిసరిగా తాగునీటిని వెంట తీసుకెళ్లాలని సూచించారు. నిమ్మరసం, మజ్జిగ, ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ ఇంట్లో తయారుచేసే పానీయాలలో కొద్దిగా ఉప్పు కలిపి తీసుకోవడం మంచిదన్నారు. వీటితో పాటు పుచ్చకాయ, కర్బూజ, ఆరెంజ్, ద్రాక్ష, పైనాపిల్, దోసకాయ, పాలకూర వంటి అధిక నీటి శాతం కలిగిన సీజనల్ పండ్లు, కూరగాయలను ఆహారంలో భాగంగా తీసుకోవాలని కోరారు. బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు వాతావరణానికి తగినట్లుగా సన్నని, వదులుగా ఉండే, లేత రంగు కాటన్ దుస్తులను ధరించడం ఉత్తమమని తెలిపారు. ఎండ దెబ్బ నేరుగా తగలకుండా గొడుగు, టోపీ, టవల్ లేదా సంప్రదాయ తలపాగాతో తలను కప్పుకోవాలని, కాళ్లకు చెప్పులు లేదా బూట్లు తప్పనిసరిగా ధరించాలని చెప్పారు. ఒకవేళ ఎవరికైనా శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరగడం, తలనొప్పి, తల తిరగడం, వాంతులు లేదా వికారం కావడం, అధికంగా చెమటలు పట్టడం లేదా చెమటలు పూర్తిగా ఆగిపోవడం, స్పృహ తప్పడం వంటి వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే అస్సలు నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు. అలాంటి బాధితులను వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి, నీరు లేదా ఓ. ఆర్. ఎస్.అందిస్తూ, ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి వైద్య సహాయం అందించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## త్వరితగతిన వడ్లు కొనుగోలు చేయాలి

**-బిజెపి రాష్ట్ర నాయకుడు దుర్గం అశోక్**



**మంచిర్యాల, మే 23 (తెలంగాణ వాణి):**
జిల్లాలో వడ్ల కొనుగోలులో అలసత్వాన్ని వీడి, త్వరితగతిన వడ్లు కొనుగోలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దుర్గం అశోక్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గంలో కిష్టంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెన్నూరు నియోజవర్గంలో ఎక్కడి కల్లాల దగ్గర అక్కడే వడ్లు కోత కోసి నెలలు అవుతున్న వడ్లు కొనుగోలు ప్రక్రియ పూర్తి కాలేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల వద్ద కనీస వసతులు లేక ఎండవేడికి రైతులు విలవిల వాడుతున్నారని ఆరోపించారు. ఎక్కడ అకాల వర్షాలు కురిసి నష్టం వాటిల్లితే రైతులు నష్టపోయి గోసపడుతారని ఆందోళన వ్యక్తం చేశారు. 5 వేల రూపాయలు చెల్లిస్తేనే లారీలు వస్తాయని రైతులను వేధింపులకు గురి చేస్తున్నారని, అదేవిధంగా అన్లోడింగ్ కు బస్తా ఒక్కింటికి 15 నుండి 20 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా తేమ పేరుతో ఒక్కో బస్తా నుండి 2 నుంచి 5 కిలోలు కోత విధిస్తున్నారన్నారు. ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దోచుకుంటుందని ధ్వజమెత్తారు. ధాన్యం కొనుగోలు ఆలస్యాన్ని నివారించాలని అగ్రికల్చర్ అధికారిని ఏఓ యామిని ని ఫోన్ ద్వారా కోరారు. అదేవిధంగా చెన్నూరు మార్కెట్ యార్డ్ గోదాం కి వెళ్లి, అధికారులతో ఎలాంటి తరుగు లేకుండా తొందరగా అన్లోడ్ చేసి రైతులకు ఇబ్బందులు కలుగ చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి చెన్నూరు మండల అధ్యక్షుడు బుర్ర రాజ శేఖర్ గౌడ్, 18వ వార్డు కౌన్సిలర్ ఏతం శివకృష్ణ, మాజీ చెన్నూరు పట్టణ అధ్యక్షుడు జాడీ తిరుపతి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఆలం బాపు, చెన్నూరు పట్టణ ప్రధాన కార్యదర్శి కాయిత వెంక టేష్, బిజెపి సీనియర్ నాయకులు యువరాజ్, రాజేష్ చింతల, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదివాసీలతో జిల్లా ఎస్పీ అల్పాహారం..

- గంజాయి, గుట్కా, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచన
- విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,యువతకు వాలీ బాల్ కిట్స్ అందజేత

**ఆదిలాబాద్, మే : 23 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
మారుమూల ఆదివాసి ప్రాంతాల ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచడం, గ్రామీణ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం కోసం ఈ రోజు గాదిగూడ మండలంలోని మరేగావ్ గ్రామం, హీరాపూర్, పారస్వాడ-బి గ్రామపంచాయతీ పరిధి, గౌరీ గ్రామం, కొలామా గ్రామ తాండా ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పర్యటించారు. గ్రామస్తులు సంప్రదాయ డప్పు వాయిద్యాల నడుమ జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గౌరీ గ్రామ ప్రజలతో కలిసి ఆదివాసీల అల్పాహారం చేసిన జిల్లా ఎస్పీ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో సమస్యలు, విద్య, ఉపాధి, రహదారి భద్రత, యువత భవిష్యత్ అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రజలను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి, గుట్కా, మద్యం, గుడుంబా వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. యువత చెడు



అలవాట్లకు బానిస కాకుండా చదువుతో పాటు ఉద్యోగాలపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను వినియోగించుకొని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు.పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించాలని, విద్య ద్వారానే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామాల్లో ప్రతి విద్యార్థి చదువుపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. మహిళల విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని గ్రామ పెద్దలకు సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. గ్రామాల్లో గొడవలు, అనవసర వివాదాలకు దూరంగా ఉండి ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు. వర్షపు నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ విధానాలను గ్రామాల్లో అమలు చేయాలని కోరారు. గాదిగూడ ప్రాంతంలో యువత, విద్యార్థుల కోసం లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాఠశాల విద్యార్థులకు 250 పాఠ్య పుస్తకాలు,పెన్నులు, 4 గ్రామాల యువతకు 5 వాలీ బాల్ కిట్స్ అందజేయడం జరిగింది. అలాగే త్వరలో అగ్నివీర్ నియామకాల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా బాబాలను, ఫకీర్లను విశ్వసించ వద్దని, వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, నార్నూర్ సీఐ అంజమ్మ, గాదిగూడ ఎస్ఐ రమ్య,గ్రామ సర్పంచ్ రాథోడ్ స్వాతి జగన్, మాజీ ఎంపీపీ గోవింద్ రావు, పటేల్ రాజు, గ్రామ పెద్దలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి:జిల్లా కలెక్టర్

**మంచిర్యాల,మే 23 (తెలంగాణ వాణి):**
కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు, నిల్వ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదామును బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ మండల తహసిల్దార్ కృష్ణ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం దెబ్బతినకుండా కేటాయించిన ప్రకారం గోదాములు,రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో గోదాములకు వచ్చే ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకొని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు



తమకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి మండల కేంద్రంలో గల సింగరేణి క్లబ్, బూదకలాన్ గ్రామంలో గల సింగరేణి క్లబ్ లను సందర్శించి ధాన్యం నిల్వకు గల అవకాశాలను పరిశీలించారు. సింగరేణి క్లబ్ లలో ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన అనుమతులు పొందాలని అధికారులకు సూచించారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ ను కాసిపేట మండల తహసిల్దార్ సునీల్ దేశ్ పాండే తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల సమత రైస్ మిల్లును మండల తహసిల్దార్ సదానందం తో కలిసి పరిశీలించి ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యం దిగుమతి వేగంగా చేసుకోవాలని, అవసరమైన మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లులకు నిర్దేశించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో వెంకటాపూర్ గ్రామానికి అభివృద్ధి బాట

**-- రూ.2.75 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శ్రీకారం**

**ఎల్లారెడ్డి మే 23 తెలంగాణ వాణి ప్రతినిధి**
ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల-వెంకటాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవతో రూ. 2.75 కోట్ల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా రహదారి సమస్యతో ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలకు ఈ పనులు పెద్ద ఊరటనిచ్చాయి.గ్రామస్తులు మాట్లాడుతూ, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా వెంకటాపూర్ గ్రామం అభివృద్ధికి దూరమైందన్నారు. గత ఎమ్మెల్యే సురేందర్ ఎన్నికల సమయంలో గ్రామానికి వచ్చి అనేక హామీలు ఇచ్చినా, గెలిచిన తర్వాత గ్రామ సమస్యలను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. తమ ఓట్లతో గెలిచిన నాయకుడు స్వార్థ రాజకీయాల కోసం పార్టీ మారి గ్రామ ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే మదన్ మోహన్ 2023 ఎన్నికల ప్రచారంలో గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, గెలిచిన వెంటనే గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రూ. 2.75 కోట్లతో బీటీ రోడ్డు మంజూరు చేసి పనులు ప్రారంభించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మా గ్రామానికి ఎన్నో సంవత్సరాల తర్వాత నిజమైన అభివృద్ధి కనిపిస్తోంది. రోడ్డు నిర్మాణంతో రాకపోకలు సులభం కావడంతో పాటు గ్రామానికి కొత్త రూపు రానుంది" అని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## జిల్లా ఎస్ సి సెల్ చైర్మన్‌గా పైడిమల్ల నర్సింగ్ నియామకం

**మందమర్రి మే 23 (తెలంగాణ వాణి విలేకరి)**
మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ చైర్మన్ గా మందమర్రి పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిమల్ల నర్సింగ్ నియామకం అయ్యారు.ఈ సందర్భం గా హైదరాబాద్ గాంధీ భవన్ లో శనివారం రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వం పల్లి సత్యనారా యణ,వైస్ చైర్మన్ సుద ర్శన్ రావు లను శాలు వాలతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేసి కృత జ్ఞతలు తెలిపారు. అనం తరం నర్సింగ్ మాట్లాడు తూ నా పై నమ్మకంతో నాకు ఈ బాధ్యతగా పదవిని రావడానికి కృషిచేసిన కార్మిక శాఖ రాష్ట్ర మంత్రి వర్యులు వివేక్ వెంకట స్వామి, మంచిర్యాల శాసనస భ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపు తున్నానని అన్నారు.




పార్టీబలోపేతమే లక్ష్యంగా, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నావంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా నర్సింగ్ కు పలువురు సన్నిహితులు, అభిమా నులు అభినందనలు తెలిపారు.

## మే 31 న డా.నీలం సంపత్ 'సోషల్ పర్స్ పెక్టివ్స్' పుస్తకావిష్కరణ సభ

సుదీర్ఘకాలంగా సామాజిక అంశాలను కేంద్రంగా చేసు కొని వ్యాసాలు రాస్తూ సమాజాన్ని చైతన్యపరుస్తు న్న ఫ్రీలాన్స్ జర్నలిస్ట్,సోషల్ ఆక్టివిస్ట్ డా.నీలం సంపత్ రచించిన'సోషల్ పర్స్ పెక్టివ్స్' పుస్తకావిష్కరణ సభ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఉంటుంది. మే 31న,ఆదివారం ఉదయం 10 గంటలకు జరగబోయే ఈ సభలో ఎమ్మెల్సీ ప్రొ.కోదండ రామ్ పుస్తకాన్ని ఆవిష్కరి స్తారు.ముఖ్య అతిథులుగా డా.కె.రామచంద్రమూర్తి, మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి,మాజీ (తెలంగాణ రాష్ట్ర తొలి) మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణలు, గౌరవ అతిథులుగా ఎ.పుల్లయ్య, డా.ఏనుగునరసింహారెడ్డి,ప్రొ. కూరపాటి వెంకటనారాయ ణలు,ప్రత్యేక అతిథులుగా సారంపల్లి మల్లారెడ్డి,ఎవివి ప్రసాద్ లు,విశిష్ట అతిథులుగా రాజేంద్రబాబు, కోమటిరెడ్డి మోహన్ రెడ్డి,ఎం.వి.గోనా రెడ్డిలు




పాల్గొంటారు. సభాధ్యక్షులుగా డా.నర్రా ప్రవీణ్ రెడ్డి కొనసాగుతారు. కోట సతీష్ ఆహ్వానం పలుకు తారు.తెలంగాణ తెలుగు పరిశోధక మండలి సభను నిర్వహిస్తుందని డా. నీలం సంపత్ ఒక ప్రకటనలో తెలిపారు..

## జేపీఎన్సీఈ కళాశాలకు నేడు చారిత్రాత్మక రోజు

జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలకు నేడు చారిత్రాత్మక రోజు అని కళాశాల చైర్మెన్ కెఎస్ రవికుమార్ అన్నారు. శనివారం కళాశాలలో 'గ్లోబల్ కొలాబరేషన్ అండ్ అకాడమిక్ ఎక్చ్సేంజ్ ' అనే అంశం పై నిర్వహించిన ఒక్క రోజు సదస్సులో రాయపూర్ ఎన్ఐటీ డైరెక్టర్ డాక్టర్ ఎన్వీ రమణారావు, హైదరాబాద్ ఐఐటీ సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ సి.కృష్ణమోహన్, జపాన్ దేశంలోని ఎహిమ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ అకిరా యోకొహమాలు ముఖ్య అతిథులుగా పాల్గొనగా రవికుమార్ ప్రారంభించి ప్రసంగించారు. ఒక విదేశీ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ తమ కళాశాలను సందర్శించి, కళాశాల ఉపాధ్యాయ బృందానికి 'కృత్రిమ మేధస్సు(ఏఐ)'అంశంపై పలు విషయాలను తెలియజేయడం గొప్ప విషయమన్నారు. తమ కళాశాల లక్ష్యం వంద శాతం ప్రాంగణ ఎంపికలు, వంద శాతం అడ్మిషన్లని ఆయన అన్నారు. రాయపూర్ ఎన్ఐటీ డైరెక్టర్ ఎన్వీ రమణారావు మాట్లాడుతూ, జెపి ఎన్సీఈ కళాశాలలో నాణ్యమైన విద్య అందించడంలో కీలక పాత్ర వహిస్తుందని, తద్వారా గణనీయంగా ప్రాంగణ ఎంపికలు సాధిస్తున్నారని ప్రశంసించారు.



## భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్.లోకేష్ కుమార్.**

**కరీంనగర్:మే 23(తెలంగాణ వాణి ప్రతినిది)**
భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేష్ కుమార్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతం చేయ డంపై శనివారం హైదరాబాద్ నుండి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్.లోకేష్ కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు రెవెన్యూ లతో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ సమావేశా న్ని నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కరీంనగర్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,అడిషన ల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా భూ పరిపా లన ప్రధాన కమిషనర్ డి.ఎస్.లోకేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మార్కెట్ డిమాండ్,వాస్తవ పరిస్థితు లకు అనుగుణంగా మే 28 నాటికి మార్కెట్ విలువల సవరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ మార్కెట్ ధరలను నిశితంగా పరిశీలించి,ఎలాంటి వ్యత్యా సాలు లేకుండా శాస్త్రీయంగా ఈ విలువలను ఖరారు చేయాలని సూచించారు. రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు.



# కోలీవుడ్‌లోకి జాన్వీ కపూర్ గ్రాండ్ ఎంట్రీ .. యువ హీరోతో జత కట్టడంపై భారీ బజ్!



బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నటి జాన్వీ కపూర్ ఇప్పుడు దక్షిణాది చిత్రసీమలో తన ప్రస్థానాన్ని మరింత విస్తరించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దివంగత అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన జాన్వీ, ఇప్పటికే టాలీవుడ్‌లో దేవర, పెద్ది సినిమాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఇప్పుడు ఆమె తమిళ చిత్రసీమలోకి అడుగుపెట్టబోతున్నారనే వార్త సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.తాజా సమాచారం ప్రకారం, విలక్షణ నటుడు విక్రమ్ కుమారుడు, యువ హీరో ధృవ్ విక్రమ్ సరసన జాన్వీ నటించే అవకాశం ఉన్నట్లు కోలీవుడ్‌లో బలమైన ప్రచారం జరుగుతోంది. ఈ ఇద్దరు స్టార్ కిడ్స్ తొలిసారి ఒకే చిత్రంలో జంటగా కనిపించబోతుండటంతో ప్రాజెక్ట్‌పై అంచనాలు పెరుగుతున్నాయి. ధ్రువ్ విక్రమ్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఆయన తదుపరి చిత్రాన్ని యువ దర్శకుడు గణేష్ కే బాబు తెరకెక్కించనున్నట్లు సమాచారం. గతంలో యూత్‌కు బాగా కనెక్ట్ అయిన రొమాంటిక్ కథలతో ఆకట్టుకున్న దర్శకుడు, ఈసారి కూడా ప్రేమ, భావోద్వేగాలు, యాక్షన్ అంశాలను కలిపిన ఒక యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కథను నేటి యువతకు దగ్గరయ్యేలా రూపొందిస్తున్నారని, ఇందులో ప్రేమకథతో పాటు బలమైన భావోద్వేగ అంశాలు కూడా ఉండనున్నాయని టాక్ వినిపిస్తోంది. జాన్వీ గ్లామర్ ఇమేజ్‌తో పాటు ధ్రువ్ నటన శైలిని దృష్టిలో పెట్టుకుని కథను డిజైన్ చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. అలాగే ఈ చిత్రానికి భారీ నిర్మాణ విలువలు ఉండనున్నాయని సమాచారం. ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ ప్రాజెక్ట్‌ను గ్రాండ్ స్కేల్‌లో నిర్మించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. విజువల్స్, మ్యూజిక్, టెక్నికల్ అంశాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా సినిమాను రూపొందించాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని టాక్.ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. స్క్రిప్ట్ ఫైనలైజేషన్, లొకేషన్ ఎంపిక వంటి పనులు చివరి దశకు చేరుకున్నాయని సమాచారం. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా ఆసక్తికర అంశం ఏమిటంటే.. ఈ సినిమాను కేవలం తమిళ భాషకే పరిమితం చేయకుండా మల్టీ-లాంగ్వేజ్ విడుదల దిశగా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లో కూడా ఒకేసారి విడుదల చేసే అవకాశాలను మేకర్స్ పరిశీలిస్తున్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

# పెద్ది ఐటమ్ సాంగ్.. ప్రోమో అదుర్స్..!

రామ్ చరణ్ హీరోగా వస్తోన్న రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్ది. ఈ మూవీ కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రంలో చెర్రీ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కనిపించనుంది. బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ సినిమా జూన్ 4న థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. సూపర్ హిట్ ఖాయమంటూ మెగా ఫ్యాన్స్ ఫుల్ జోష్‌లో ఉన్నారు. అంతేకాకుండా ఈ మూవీ ఓ స్పెషల్ సాంగ్ కూడా ఉందని మేకర్స్ ప్రకటించారు. ఈ ఐటమ్ సాంగ్ కోసం చాలా మంది హీరోయిన్ల పరిశీలించిన మేకర్స్.. చివరికీ కోలీవుడ్ బ్యూటీ శృతిహాసన్‌ను ఎంపిక చేశారు. ఈ సాంగ్‌లో రామ్ చరణ్ సరసన శృతిహాసన్ స్టెప్పులు వేయనుంది. తాజాగా ఈ పాటకు సంబంధించిన ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేశారు. హల్లల్లో హల్లల్లో అంటూ సాగే ఈ పాట ప్రోమో చూస్తుంటే మెగా ఫ్యాన్స్‌ను ఊపేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ ఫుల్ సాంగ్‌ను మే 23న భోపాల్‌లో జరగనున్న ఈవెంట్‌లో రిలీజ్ చేయనున్నారు.

# సత్యదేవ్ కొత్త సినిమా.. 'సమవర్తి' ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్!



టాలీవుడ్ నటుడు సత్యదేవ్ సరికొత్త యాక్షన్ మోడ్‌లోకి మారిపోయాడు. ఆయన హీరోగా నటిస్తున్న 16వ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ తాజాగా వచ్చింది. ఈ చిత్రానికి 'సమవర్తి' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ మేకర్స్ అదిరిపోయే ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఆరంభం' ఫేమ్ అజయ్ నాగ్ వి. దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుండగా.. ఈ చిత్రాన్ని ఒక పవర్‌ఫుల్ ఎకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు మేకర్స్. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సత్యదేవ్ చేతిలో గొడ్డలి పట్టుకుని, మునుపెన్నడూ చూడని రీతిలో ఊరమాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలను భారీగా పెంచేశారు. ఒక వైల్డ్ రైడ్‌లా సాగే ఈ కథలో సత్యదేవ్ పాత్ర ఎంతో వైవిధ్యంగా ఉండబోతోందని చిత్రబృందం పేర్కొంది. రుద్ర పిక్చర్స్ మరియు పంచభూత అఫీషియల్ బ్యానర్లపై జక్కిడి శివ, శశిధర్ సంయుక్తంగా ఈ హై-బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ వైల్డ్ యాక్షన్ థ్రిల్లర్‌లో దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, రవీంద్ర విజయ్ తదతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# కేన్స్‌లో మరోసారి మెరవనున్న ఐశ్వర్య రాయ్.. రూమర్లకు చెక్ పెట్టిన మాజీ ప్రపంచ సుందరి!



ప్రపంచ సినీ అభిమానుల దృష్టిని ఆకర్షించే ప్రతిష్ఠాత్మక కేన్స్ చలనచిత్రోత్సవం ప్రతి ఏడాది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ వేడుకల్లో బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఎప్పుడూ తన ప్రత్యేక శైలి, అద్భుతమైన దుస్తులతో అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటారు. అయితే ఈసారి ఆమె కేన్స్ వేడుకలకు హాజరుకావడం లేదంటూ గత కొద్ది రోజులుగా సామాజిక మాధ్యమాల్లో పలు వార్తలు వైరల్ అయ్యాయి. ఈ ప్రచారంతో అభిమానుల్లో నిరాశ నెలకొనగా, ఇప్పుడు ఆ ఊహాగానాలకు ఐశ్వర్య స్వయంగా తెరదించారు. తాజాగా ఆమె తన కుమార్తెతో కలిసి ఫ్రాన్స్‌కు బయల్దేరినట్లు సమాచారం . దీంతో కేన్స్ చలనచిత్రోత్సవం చివరి రోజు కార్యక్రమాల్లో ఆమె పాల్గొననున్నట్లు స్పష్టత వచ్చింది. ఈ వార్తతో అభిమానుల్లో మళ్లీ ఉత్సాహం నెలకొంది. ప్రతీ ఏడాది ఒక ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ తరఫున కేన్స్ వేదికపై సందడి చేసే ఐశ్వర్య, ఈసారి ఆ బ్రాండ్‌కు సంబంధించిన ప్రచార కార్యక్రమాల్లో కనిపించకపోవడంతో అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి. ఆమె స్థానంలో బాలీవుడ్ నటి అలియా భట్ పాల్గొననున్నారంటూ కూడా వార్తలు వినిపించాయి. దీంతో ఐశ్వర్య అభిమానులు నిరాశ వ్యక్తం చేశారు. అయితే తాజాగా ముంబయి విమానాశ్రయంలో ఐశ్వర్య కనిపించడంతో ఆ వార్తలకు పూర్తిగా తెరపడింది. ఇప్పుడు ఆమె కేన్స్ రెడ్ కార్పెట్‌పై ఎలాంటి రూపంలో కనిపించనున్నారనే ఆసక్తి అభిమానుల్లో పెరిగింది. గతంలో ఎన్నో సందర్భాల్లో తన వినూత్నమైన ఫ్యాషన్ ఎంపికలతో ఆమె ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. 2002లో తొలిసారిగా కేన్స్ చలనచిత్రోత్సవానికి హాజరైన ఐశ్వర్య అప్పటి నుంచి ప్రతి ఏడాది తన ప్రత్యేక శైలితో ఆకట్టుకుంటూనే ఉన్నారు. ముఖ్యంగా గతేడాది భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా చీరలో కనిపించిన ఆమె అందరి ప్రశంసలు అందుకున్నారు. నుదుటిపై సింధూరంతో కనిపిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె ప్రతి ఏడాది కేన్స్ వేదికపై చేసే సందడి ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతుంటుంది. ఇప్పుడు మరోసారి ఆమె రెడ్ కార్పెట్‌పై ఎలాంటి శైలితో అభిమానులను ఆకట్టుకుంటారో అన్న ఆసక్తి సినీ, ఫ్యాషన్ వర్గాల్లో నెలకొంది. అభిమానులు కూడా ఐశ్వర్య ప్రత్యేక లుక్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సూర్యకు సెన్సేషనల్ కంబ్యాక్.. బాక్సాఫీస్‌పై దండయాత్ర రూ.300 కోట్ల క్లబ్‌లో చేరుతుందా?

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న భారీ కంబ్యాక్ ఎట్టకేలకు నిజమైంది. గత కొంతకాలంగా సరైన కమర్షియల్ బ్లాక్‌బస్టర్ కోసం ఎదురుచూస్తున్న సూర్యకు తాజాగా వచ్చిన 'కరుప్పు' చిత్రం ఆ లోటును పూర్తిగా తీర్చేసినట్టు కనిపిస్తోంది. తెలుగులో 'వీర భద్రుడు' పేరుతో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన మొదటి వారం ముగిసేలోపే ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. సాధారణంగా పెద్ద సినిమాలు మొదటి వారంలో భారీ వసూళ్లు నమోదు చేయడం కొత్త విషయం కాదు. కానీ 'కరుప్పు' సాధించిన నంబర్లు మాత్రం ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం కేవలం ఏడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల మార్క్‌ను దాటేసి మొత్తం రూ.207 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. దీంతో ఇది సూర్య కెరీర్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాల్లో అత్యంత వేగంగా భారీ వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచిందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు సూర్య కెరీర్‌లో ఎన్నో హిట్ చిత్రాలు వచ్చినా, ఈ స్థాయిలో భారీ ఓపెనింగ్స్‌తో పాటు స్థిరమైన వసూళ్లు రావడం అభిమానులను మరింత ఆనందంలో ముంచెత్తుతోంది. ముఖ్యంగా తమిళనాడులో సినిమా అద్భుతమైన రన్ కొనసాగిస్తుండగా, తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, కేరళతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలో కూడా మంచి స్పందన లభిస్తోంది. వీకెండ్ తర్వాత కూడా వసూళ్లు బలంగా కొనసాగడం సినిమాకు ఉన్న బలమైన మౌత్ టాక్‌ను సూచిస్తోంది. ఇప్పుడు ట్రేడ్ విశ్లేషకుల దృష్టి మొత్తం సినిమా తదుపరి లక్ష్యంపై పడింది. ప్రస్తుతం 'కరుప్పు' రూ.300 కోట్ల గ్రాస్ మార్క్ వైపు దూసుకెళ్తోందని వారు అంచనా వేస్తున్నారు. ఇదే స్పీడ్ కొనసాగితే సూర్య కెరీర్‌లోనే కాదు, కోలీవుడ్‌లో కూడా మరో భారీ గ్రాసర్‌గా ఈ చిత్రం చరిత్ర సృష్టించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించగా, సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ సంగీతం అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. కథ, ఎమోషన్స్, యాక్షన్ అంశాలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కలిసి సినిమాను ప్రేక్షకులకు మరింత దగ్గర చేసినట్టు సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పుడు అందరి చూపు ఒక్కటే ..'కరుప్పు' రూ.300 కోట్ల క్లబ్‌లో చేరుతుందా? లేక అంతకుమించి కొత్త రికార్డులకు శ్రీకారం చుడుతుందా అన్నది చూడాలి.



Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S) Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com